



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 25 జనవరి 2026

పేజీలు 19


# జననేతకు ఘన నివాళులు...



- పరిటాల రవన్న.. ఈ నేల నిన్ను మరువదన్న..
- 21వ వర్ధంతి సందర్భంగా పరిటాల రవికి ఘన నివాళి...
- ప్రముఖులు, అభిమానుల రాకతో జనసంద్రంగా మారిన వెంకటాపురం..
- ఘాట్ వద్ద నివాళులర్పించిన పరిటాల సునీత, శ్రీరామ్, ఇతర కుటుంబ సభ్యులు..
- పరిటాల రవి కల సాకారం కాబోతోందన్న సునీత, శ్రీరామ్..
- ఊపిరి ఉన్నంత వరకు ఆయన ఆశయ సాధన కోసమే మా ప్రయాణమన్న సునీత, శ్రీరామ్..

**రామగిరి మేజర్ న్యూస్:**
పీడిత ప్రజల పక్షాన నిలబడి.. పెత్తందారులు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించి... రాజకీయాల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న పరిటాల రవికి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళి అర్పించారు. రామగిరి మండలం వెంకటాపురంలో మాజీ మంత్రి టిడిపి నాయకుడు పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి భారీగా తరలివచ్చిన అభిమానుల మధ్య సాగింది. ముందుగా తమ కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే సునీత శ్రీరామ్ పరిటాల ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

02లో



అనంతరం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పరిటాల ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ కుటుంబ సభ్యులతో కలసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, అనంతపురం జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఆలం నరసానాయుడు, రామలింగా రెడ్డి, గడ్డం సుబ్రహ్మణ్యం, బాంబే దయింగ్ నాగన్న ఇతర ముఖ్య



## తిమ్మమ్మ మర్రిమానును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

- ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే కందికుంట

8లో



## పరిటాల రవీంద్రకు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే

### పరిటాల రవి సేవలను టిడిపి పార్టీ స్మరిస్తూనే ఉంది - ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** పరిటాల రవి సేవలను తెలుగుదేశం పార్టీ ఇప్పటికీ స్మరిస్తూనే ఉందని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. పరిటాల రవి 21వ వర్ధంతి కార్యక్రమానికి పరిటాల రవి స్వగ్రామం వెంకటాపురానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు వెళ్లి రవి ఘట్ దగ్గర ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం, పేదల సంక్షేమం, ఆడబిడ్డలకు అండదండలతో పాటు, మాన ప్రాణ రక్షణ కోసం నిలబడి, పేదలపై అన్యాయాలను ఎదుర్కొని, పెత్తందారులపై తిరుగుబాటు చేసి, ప్రజల పక్షాన నిలబడి ప్రాణాల సైతం ప్రజల కోసం, తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ప్రాణాలను అర్పించిన మహా నేత పరిటాల రవీంద్ర అని ఎమ్మెల్యే సురేంద్రబాబు కొనియాడారు. ప్రతి సంవత్సరం పరిటాల రవి వర్ధంతిను వెంకటాపురం గ్రామ ప్రజలు, పరిటాల రవి అభిమానులు అనుచరులు, తెలుగుదేశం పార్టీ వర్తంతిని

04

# నిండా నిర్లక్ష్యం..

### నిర్లక్ష్యానికి నిలువుటద్దం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి





కేవలం కూటమి ప్రభుత్వంలోని పెద్దలు తాము ఎక్కడా లేని విధంగా వైద్య సేవలను అందిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో సుభిక్షమైన వైద్యాన్ని అందిస్తున్నామంటూ ప్రగల్భాలు చెప్పుకోవడం తప్ప ఇక్కడి వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు పోతున్న వారి నిర్లక్ష్య వైఖరితో ఇబ్బందులు పడుతున్న కనీస వైద్య సేవలు కరువై తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఇక్కడి అధికార యంత్రాంగంలో మాత్రం ఏనాడు మార్పు రావడం లేదు. మిన్ సిగ్గుగా వ్యవహరిస్తూ కేవలం ఫోటోలకు ఫోజులు అందించుకుంటూ తమ దౌర్భాగ్యమైన వ్యవహారంతో ఆసుపత్రిలో నీచమైన వ్యవహారం నడుస్తోందంటూ విమర్శలు వినిపిస్తున్నాయి.

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్, జనవరి 24**

- అడుగడుగునా రోగులంటే బాధ్యత రాహిత్యం
- వైద్యం అందలేదని ప్రశ్నిస్తే..
- చెస్ట్ వార్డ్ రోగి కి ఆర్థో వార్డులో వైద్యం కనీస పర్యవేక్షణ బాధ్యత రాహిత్యమే కారణమంటూ తీవ్ర ఆరోపణలు

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో వైద్యం అందడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తే తప్ప వైద్య సేవలు అందలేని దౌర్భాగ్యమైన పరిస్థితి అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కొనసాగుతోంది. వారి నిర్లక్ష్యపు వైద్యానికి కనీస వైద్యం అందక తీవ్ర అవస్థలు పడిన రోగికి సంబంధించిన వ్యవహారం నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక కథనంతో బహిర్గతం చేస్తుంది. సింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు కు చెందిన వి వెంకటేష్ అనే రోగి శనివారం మధ్యాహ్నం 12 గంటల 40


Department of Medical Education Services, A.P.
Government General Hospital, ANANTHAPURAMU
CASE SHEET

నిమిషాలకు ఊపిరితిత్తులలో ఇబ్బంది కారణంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరాడు. అతనిని పరీక్షించిన వైద్య బృందం పరిస్థితి విషమంగా ఉండడంతో అతనిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఊపిరితిత్తుల విభాగానికి సంబంధించిన ప్రత్యేక వైద్య విభాగానికి అడ్మిషన్ చేశారు. అయితే ఇక్కడి సిబ్బంది తమ దౌర్భాగ్యమైన అత్యంత నిర్లక్ష్యమైన వైఖరికి నిదర్శనంగా

02



బౌలింగ్ చేస్తున్న ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి

## విజయం దిశగా ఆంధ్ర జట్టు..

- మూడవరోజు విజృంభించిన ఆంధ్ర బౌలర్లు..
- 191 పరుగులకు కుప్పకూలిన విదర్భ..
- 93/1 పరుగులు చేసిన ఆంధ్ర

8లో

## నిండా నిర్లక్ష్యం..

మొదటి పేజీ తరువాయి

సంబంధిత రోగిని కనీసం బాధ్యత లేకుండా రోగిని తీసుకువెళ్లి ఆర్థోవార్డులో అడ్మిషన్ చేశారు. మధ్యాహ్నం నుంచి రాత్రి అవుతున్న కనీసం వైద్య సేవలు అందించకపోవడంతో వారి బంధువులు శనివారం సాయంత్రం కనీసం వైద్యం అందించడం లేదంటూ ప్రశ్నించడంతో అసలు ఈ రోగి చెస్ట్ వార్డ్ కు సంబంధించిన రోగి అని ఇతనిని ఆర్తో వార్డులో ఎందుకు అడ్మిషన్ చేశారంటూ తమ నిర్లక్ష్యంతో వ్యవహారం బయటపడింది.

### ఎందుకింత నిర్లక్ష్యం..

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దౌర్భాగ్యమైన పరిస్థితికి సంబంధించి కనీస పర్యవేక్షణను సంబంధిత అధికార యంత్రాంగం పూర్తిగా విస్మరించడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం రోజురోజుకు అత్యంత దారుణంగా తయారయింది. ఆయా వార్డులను కనీసం పర్యవేక్షించాల్సిన అధికారులు కేవలం చుట్టపు చూపు వ్యవహారంతో చేతులు దులుపుకుంటున్నారు. దీని ద్వారా రోగులకు అందే వైద్య సేవలలో తీవ్ర నిర్లక్ష్యం చేసిన వారిపై ఎలాంటి చర్యలు లేకపోవడంతో ఆసుపత్రిలో వ్యవహారం రోజురోజుకు దౌర్భాగ్యంగా తయారయింది. కేవలం నామమాత్రపు విధులు నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్లు ఒక్క వార్డును కూడా పరిశీలించిన దాఖలాలు లేవు. కేవలం కిందిస్థాయి ఉద్యోగులపై తమ వీర ప్రతాపాన్ని చూపుతూ అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. వీరికి వత్తాసు పలుకుతూ ఇక్కడి కొందరి భజన బృందం వ్యవహారంతో ఆసుపత్రి పూర్తిగా అత్యంత దౌర్భాగ్యంగా తయారైంది. ఇలాంటి వ్యవహారం పై చర్యలు తీసుకోకపోతే మరింత దయనీయమైన పరిస్థితి నెలకొనే ప్రమాదం ఏర్పడుతుంది.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**– 9 మంది అరెస్టు.. 92,500 నగదు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం**



నంబులపూలకుంట,మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కదిరి డి.ఎస్.పి శివ నారాయణ స్వామి ఆదేశాల మేరకు కదిరి రూరల్ సీఐ నాగేంద్ర ఆధ్వర్యంలో శనివారం పోలీసులు పేకాట స్థావరాలపై దాడులు చేశారు. దాడులలో మండలంలోని టీఎన్ పల్లి గ్రామ శివారులో జూదమాడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. పట్టుబడిన పేకాట రాయుళ్ల నుంచి రూ.92,500 నగదు, 9 సెల్ ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. సందర్భంగా సిఐ మాట్లాడుతూ పేకాట మట్ట అక్రమ మద్యం, అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా జరుగుతుంటే తమకు సమాచారం ఇవ్వాలని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో తలుపుల, గాండ్లపెంట ఎస్సైలు చెన్నయ్య ,సుమతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా యలమంచిల బాలాజీ పోటీ

**– మద్దతు తెలిపిన ఉమ్మడి జిల్లాల దళిత గిరిజన సంఘాలు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీ చేస్తున్న అనంతపురం జిల్లాకు చెందిన యలమంచిల బాలాజీకు ఉమ్మడి జిల్లాకు చెందిన దళిత సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. శనివారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో యలమంచిలి బాలాజీ నీ దళిత సంఘాల నాయకులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హైకోర్టులో సీనియర్ అడ్వకేట్ గా , పనిచేసిన అనుభవం యలమంచిలి బాలాజీకి ఉందని, న్యాయ వ్యవస్థ పై జూనియర్ లాయర్లకు తను మార్గదర్శకంగా ఉంటూ అనేక విషయాలపై ప్రజా వ్యాజ్యా లు పైన తన గలాన్ని వినిపించాడని కొనియాడారు. ప్రజల పక్షాన లీగల్ గా పోరాటం చేశాడని, అలాంటి వ్యక్తికి తమ అమూల్యమైన ఓటును న్యాయవాదుల ద్వారా మొదటి ప్రాధాన్యత ఓటును వేయిస్తామని, దళిత గిరిజన సంఘాలు ఆయనకు మద్దతుగా నిలుస్తామని తెలిపారు. ఆయన గెలుపుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కేపీ నారాయణస్వామి, అడ్వకేట్ సాకే నరేశ్ , దళిత సంఘాల నాయకులు రవి రాజ్ , చిన్న పెద్దన్న, నెరమెట్ల ఎల్లన్న, బాణా సుశీనా, రమణ, సీసీ ఓబులేసు చెన్నంపల్లి ఓబులేసు,సంజీవ్, బంగి ఓబులపతి, నగేష్, బండార్ కొల్లాయప్ప, మండల నల్లప్ప, సొల్లు అఖిలప్ప తదితరులు పాల్గొన్నారు.

## జననేతకు ఘన నివాళులు..

(మొదటి పేజీ తరువాయి)





నాయకులు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, ధర్మవరం టిడిపి ఇన్ ఛార్జ్ శ్రీరామ్ మాట్లాడుతూ రవీంద్ర గారు చనిపోయి 21సంవత్సరాలు గడుస్తున్నా.. అభిమానుల గుండెల్లో నేటికీ ఆయన చిరస్థాయిగా ఉన్నారన్నారు. ఆయన అభిమానులు ఎక్కడ ఉన్నా ఈరోజు నివాళులర్పించడం చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. ఒకప్పుడు పీడిత ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాల గురించి మాకు తెలియని ఎన్నో విషయాలు



ఆయన సహచరులు, ఆరోజు ప్రత్యక్షంగా చూసినవారు నేటికీ చెబుతుంటారన్నారు. ఎన్టీఆర్ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చి... ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఈ ప్రాంతానికి ఎన్నో సేవలు అందించారన్నారు. పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించాలన్నది ఆయన చిరకాల స్వప్నమని.. అయితే ఆ రోజు ఉన్న పరిస్థితుల్లో వీలు కాలేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పరిటాల రవీంద్ర కాలువ పేరుతో ఈ ప్రాజెక్టును ప్రారంభించినా ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని పూర్తిగా పక్కన పెట్టిందన్నారు. మళ్ళీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు మరోసారి నిధులు కేటాయించారని.. రేపటి రోజు ఆ పనులు ప్రారంభమవుతాయని వారు తెలిపారు. పరిటాల రవి ఆశయ సాధన కోసం ఊపిరి ఉన్నంతవరకు తాము కృషి చేస్తామని సునీత, శ్రీరామ్ స్పష్టం చేశారు.

## మరవకొత్త పల్లి పరిసర ప్రాంతాల్లో డ్రోన్లతో పరిశీలన

చిలమత్తూరు మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండల కేంద్రం కోడూరు మరియు మరవకొత్త పల్లి పరిసర ప్రాంతాల్లో ఎస్సై మునీర్ అహ్మద్ నేతృత్వంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఉద్దేశంతో ప్రత్యేక డ్రోన్ పర్యవేక్షణ చేపట్టారు బహిరంగ ప్రదేశంలో అనుమానస్పద వ్యక్తులు సంచారం మరియు అక్రమ కార్యకలాపాలు ప్రజాభద్రతకు విఘాతం కలిగించేందుకు ఎవరైనా ప్రయత్నించిన అటువంటి పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఈ డ్రోన్ ఆపరేషన్ చేపట్టారు ఆ ప్రాంతాలలోని భౌగోళిక పరిస్థితులు, చెరువులు, వాగులు మరియు తదితర బహిరంగ ప్రదేశాల్లో అనుమానస్పదంగా కనిపించే చర్యలను రికార్డు చేశారు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బాలికలకు విద్య శక్తివంతమైన ఆభరణం!

**– సమాజంలో మీకు గౌరవప్రదమైన స్థానాన్ని కల్పిస్తుంది..**

**– బాల్యవివాహాలు చట్టరీత్య నేరం**

**– సీడీపీఓ సాజిదా బేగం**



తాడిపత్రి,మేజర్ న్యూస్: విద్య బాలికలకు శక్తివంతమైన ఆభరణమని తాడిపత్రి సిడిపిఓ సాజిదా బేగం అన్నారు.తాడిపత్రి పట్టణంలోని 11వ వార్డులో ఉన్న పురపాలక ప్రాథమిక ఉన్నత ఉర్దూ పాఠశాలలో శనివారం జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ ఎస్. సాజిదా బేగం అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు బాలికల విద్య, ఆరోగ్యం, పోషకాహారం, ఆత్మరక్షణ, రక్తహీనత, పరిశుభ్రత, ఫోక్సో చట్టం, బాల్య వివాహాల నిర్మూలన, వృత్తి విద్య, జీవనోపాధి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే బాలికలు హక్కులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే 18 సంవత్సరాల లోపు బాలికలు వివాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరమని తెలిపారు. బాలికలు ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలు చేసుకోకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో కేవలం చదువు మీద మాత్రమే శ్రద్ధ చూపాలన్నారు.అలాగే విద్య సమాజంలో మీకు గౌరవప్రదమైన స్థానాన్ని కల్పిస్తుందని తెలిపారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్టు మీ దృష్టికి వస్తే 1098 కు సమాచారం అందించాలని తెలిపారు. అదేవిధంగా భేటీ బచావో బేటి పడావో అనే పథకం భారత ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. పథకం యొక్క ప్రధాన లక్ష్యం బాలికల సంక్షేమం మరియు సాధికారతను ప్రోత్సహించడం అని తెలిపారు. ఎవరికి ఎలాంటి సమస్య ఎదురైన సంబంధిత అధికారులకు ధైర్యంగా తెలియజేయాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉమాదేవి,రామలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురామిరెడ్డి, అంగన్వాడి టీచర్లు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం తిని విద్యార్థులు

**ఆస్పత్రిపాలైన సంఘటనపై విచారణ చేపట్టిన అధికారులు**



కణేకల్, మేజర్ న్యూస్ : కణేకల్ మండలం పరిధిలోని 43 ఉడేగోళం ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైన ఘటనపై అధికారులు శనివారం విచారణ చేపట్టారు. ఈ ఘటనపై స్పష్టత కోసం తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయ సింహ రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్ణ, వైద్యాధికారి పురుషోత్తం నాయక్ పాఠశాలను సందర్శించి సమగ్ర విచారణ నిర్వహించారు. విచారణలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బందితో మాట్లాడిన అధికారులు ఘటనకు గల కారణాలను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం చేసిన వెంటనే విద్యార్థులను రిపబ్లిక్ డే రిహార్సల్ చేయించడంతో కొంతమంది విద్యార్థులకు వాంతులు రావడంతో పాటు అస్వస్థత ఏర్పడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు కలుషిత ఆహారం కారణం కాదని, భోజనం అనంతరం తక్షణమే శారీరక శ్రమ చేయించడమే అస్వస్థతకు కారణమై ఉండొచ్చని వైద్యాధికారి తెలిపారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని అధికారులు భరోసా ఇచ్చారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటామని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఉరవకొండలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరకుండా సంపూర్ణమైన ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని ఎంపీడీవో రవి ప్రసాద్, జి ఎస్ డబ్ల్యు ఎస్ డిప్యూటీ ఎంపీడీవో మహమ్మద్ రఫీ, ఎంఈఓ ఈశ్వరప్ప తెలిపారు. శనివారం మేజర్ గ్రామపంచాయతీ పరిసరాల్లో అధికారులు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు తమ ఇళ్లలోని తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి శానిటేషన్ వాహనానికి ఇవ్వడం అలవాటు చేసుకోవాలన్నారు. గ్రామంలోని సామూహిక మరుగుదొడ్లను పరిశీలించి అక్కడ వాటిని వాడుతున్న వారి వివరాలను సేకరించి అవసరమైతే వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని సిబ్బందికి సూచించారు. వైద్యాధికారులు డాక్టర్ సాహితీ, డాక్టర్ పావని గ్రామపంచాయతీ క్లాప్ మిత్రాలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. హరిత రాయబారులు, సిబ్బందితో అధికారులు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది అబ్దుల్, మేస్త్రీలు లేపాక్షి, రామాంజనేయులు, మహేష్, చిన్న రామాంజ నేయులు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ ఎం జయప్రకాష్ గౌడ్, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం జయలక్ష్మి, ఆశా వర్కర్లు, హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**కౌకుంట్ల జెడ్పి ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాలికలు లింగ, విద్య, పోషణ, వైద్యం, ముఖ్యంగా చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు వెంకటరమణ తెలిపారు. మండలంలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కౌకుంట్ల జెడ్పి ఉన్నత పాఠశాలలో డాక్టర్ లక్ష్మి చందన ఆధ్వర్యంలో శనివారం జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన మాట్లాడుతూ నేటి సమాజంలో లింగ వివక్ష అధికమైనదని తద్వారా స్త్రీల యొక్క సంఖ్య గణనీయంగా తగ్గుతున్నట్లు తెలిపారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ మాట్లాడుతూ మహిళలకు సంబంధించి అన్ని అంశాలలో సమాజం వివక్ష చూపడం తగదన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, పెరగనిద్దాం, చదివిద్దాం, గౌరవిద్దాం అనే నినాదంతో ముందుకెళ్లాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్.ఓ బి అరుణ కుమారి, హెచ్ఎం శ్రీనివాసులు, ఆరోగ్య సహాయకులు ఎం ప్రసాద్ రావు, ఏఎన్ఎంలు వెంకటలక్ష్మి, కళావతి, ఆశా కార్యకర్తలు ఈశ్వరమ్మ, మహాదేవి, గ్రామ ప్రజలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఏపీ ఖోఖో జట్టుకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఖోఖో జట్టుకు ఇద్దరు చిన్న కూతురు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, పి.డి ప్రభాకర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పిడి ప్రభాకర్ మాట్లాడుతూ జనవరి 22వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో జరిగిన అండర్ 14 నేషనల్ సబ్ జూనియర్ ఖో ఖో సెలక్షన్లో పాల్గొన్న చిన్న హోతూర్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థిని సి అనిత, బి శ్రీ సూర్య జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు జనవరి 31వ తేదీ నుంచి ఫిబ్రవరి 4 వరకు హర్యానా లో జరిగే జాతీయస్థాయి ఖో ఖో పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు చెప్పారు. జాతీయ స్థాయి పోటీలకు పాఠశాల నుంచి ఒకేసారి ఇద్దరికీ అవకాశం కల్పించడం గొప్ప విషయం అని పిడి ప్రభాకర్ కొనియాడారు. ఇందులో సి. అనిత రెండవసారి జాతీయస్థాయికి ఎంపికైనట్లు గుర్తు చేశారు. జాతీయస్థాయి ఖో ఖో జట్టుకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. ఆంగ్ల ఉపాధ్యాయురాలు పద్మజ రూ.2 వేలు, గ్రామ సర్పంచ్ భర్త విజయ్ రూ.11,000లు విలువైన స్పోర్ట్స్ కిట్ ఉచితంగా అందజేశారు.

## 16వ ఓటరు జాతీయ దినోత్సవం

**విద్యార్థులకు ఓటర్లపై అవగాహన కల్పించిన తహసీల్దార్**




**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు 16వ ఓటరు జాతీయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్థానిక తహసీల్దార్ బాలకిషన్ శనివారం అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది కీలకమని, వజ్రాయుధం అని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఓటు ద్వారానే ప్రజాప్రతినిధులను ఎన్నుకుని, ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుని, పాలన కొనసాగించుకుంటున్నామని ఆయన అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అనుసరించి హక్కులను వినియోగిస్తూ, బాధ్యతలను, విధులను నిర్వర్తిస్తూ ఒక పౌరుడిగా మెలుగుతున్నామని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అవశ్యకత అనే అంశం పట్ల వ్యాసరచన పోటీలను నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ లు పంపిణీ చేశారు. అంతకు ముందు విద్యార్థుల చేత ఓటరుడి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ శ్రీవల్లి, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

**- ఆర్టీవో విశ్వనాథరెడ్డి**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు దీనిని రాయదుర్గం ఆర్టీవో వై విశ్వనాథ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయదుర్గం ఆర్టీవో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టులను పెట్టుకొని వాహనాలు నడపాలన్నారు. వాహనదారులు కచ్చితంగా లైసెన్స్ పొంది ఉండాలని వాహనాలకు కచ్చితంగా ఇన్సూరెన్స్ చేపించాలన్నారు. కండిషన్ లో ఉండే వాహనాలనే వాడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో అసిస్టెంట్ పిఏ అఫ్జల్ భాష మండలానికి చెందిన డ్రైవర్లు పాల్గొన్నారు.

## తక్కువ పెట్టుబడులతో అధిక పంట దిగుబడి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ విధానం గురించి రబీ వేరుశనగ రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఎకాలజీ సంస్థ తరపున సెట్టూరు మండలం చెర్లోపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం పద్ధతులు గురించి అగ్రికల్చర్ స్పెషలిస్ట్ వీరభద్ర రెడ్డి రైతులకి అవగాహన కల్పించడం జరిగింది. ప్రధాన పంట చుట్టూ మేర పంటలు వేసుకోవడం వల్ల పురుగులు తెగుళ్ల ప్రధాన పంటకు సోకవని చెప్పారు. అంతర పంటలు రక్షక పంటలు ఎర పంటలు వేసుకోవడం వల్ల మిత్ర పురుగులు బాగా వస్తాయి ఇవి పంటకు హాని కలిగించే శత్రువు పురుగులను అదుపులో ఉంచుతాయి. అలాగే పంటలకు ద్రవ జీవామృతం ప్రతి 15 రోజులకు ఒకసారి పిచికారి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ విధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పాటించే రైతులకు పి జి ఎస్ సర్టిఫికేషన్ ద్వారా మంచి గిట్టుబాటు ధర వస్తుందని తెలియచెప్పారు.

## రాతిదూలం లాగుడుపోటీల విజేతలకు బహుమతులు



**కుందుర్పి(మేజర్ న్యూస్)** మండల సందర్భంలో జరుగుతున్న శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి రథోత్సవంసందర్భంగా శనివారం రాతిదూలం లాగుడు పోటీలలో విజేతలకు గ్రామ పెద్దలు, గ్రామప్రజలు,టీడీపీ నాయకులు బహుమతులు అందించారు.మొదటి బహుమతి తోపుదుర్తి వృషభాల(ఎమ్మెల్యే ముప్పై వేలు),రెండవ బహుమతి (ముద్దులచెరువు వృషభాలు) (పీటీఎఫ్ సంఘం),మూడవ బహుమతిని బళ్లారి వృషభాలు (రామమూర్తి, మగ్రిస్వామి, రాధాస్వామి స్కూల్ రాజు),నాలుగవ బహుమతి గార్లదిన్నె వృషభాలు(బీజేపీ గంగాధర) గెలిచాయి విజేతలకు టీడీపీ నేత ధర్మతేజ,గ్రామపెద్దలు, బహుమతి పంపిణీ దాతలు బహుమతులు అందజేశారు.

## జాతీయ బాలికల దినోత్సవం ర్యాలీ



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం శ్రీధర్ఘట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బాలికా దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు యాక్ట్ గురించి చైల్డ్ మ్యారేజ్ గురించి, టీనేజ్ ప్రెగ్నెన్సీ గురించి, అవగాహన కల్పిస్తూ వాళ్లతో చైతన్యం తీసుకుని అలాగే పిల్లలందరితో పాటు గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతముగా ర్యాలీ ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది. మెడికల్ ఆఫీసర్ డా కుమార్ రాజా డాక్టర్ గీతా, భార్గవి, ఎంపీహెచ్వో, ఆశా కార్యకర్తలు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీలో 16వ నేషనల్ ఓటర్స్ డే

**పాల్గొన్న తహసిల్దార్, టిడిపి నాయకులు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్పలోని స్థానిక కేజీబీవీ పాఠశాల నందు నేషనల్ 16వ ఓటర్స్ డే కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ అనిల్ కుమార్ టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున పాల్గొనగా ఎస్ఓ నాగరత్నబాయి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ జాతీయ ఓటర్ దినోత్సవం జనవరి 25 1950లో అమల్లోకి వచ్చిందని, భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవం, యువ ఓటర్లు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేల ప్రోత్సహించడానికి ఈ దినోత్సవాన్ని మొదటిసారిగా 2011 జనవరి 25 నిర్వహించబడినదని, ఈ కార్యక్రమం 16 సంవత్సరాలుగా జరుపుకుంటున్నామన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని, యువత ఓటర్లుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కావాలని, స్వేచ్ఛాయుత, నిష్పాక్షపాత ఎన్నికల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. మన ఓటు మన భవిష్యత్తుకు పునాదని, బాధ్యతయుతమై ఓటరుగా దేశ అభివృద్ధికి తోడ్పడదామని పిలుపునిచ్చారు. అలాగే ఇప్పుడు ఉన్న పీఎం, సీఎంలు, ఎమ్మెల్యేలు, సర్పంచులు, మన ఓటు వేయడంతోనే గెలుపొందే వారిని, ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, మంచి నాయకున్ని ఎన్నుకోవడానికి ఓటు హక్కు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు, అనంతరం అధికారులు నాయకులు, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయ బృందము విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలం లో ని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఉదయం సుప్రభాతతో సేవతో మొదలుకొని, కుంకుమార్చన, ఆకు పూజ, వెండి కవచలంకరణ, మహా పుష్పాలంకరణ, మహా నివేదన, తదితర ప్రత్యేక విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: రాయదుర్గం మండల పరిధిలో మల్లాపురం మల్లాపురం గ్రామ సమీపంలో కొండలో కొలువైన నరసింహ స్వామికి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి గంగాభిషేకం తైలాభిషేకం పంచామృతాభిషేకం పుష్పాభిషేకం అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించే మంగళహారతులు అందించారు తదనంతరం భక్తాదులకు తీర్థప్రసాదాలు వినియోగించారు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండే మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి కర్ణాటక ప్రాంతం బళ్ళారి నుండి భక్తాదులో పెద్ద ఎత్తున హాజరైనారు

## హిరేతూర్పి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దీపాల మహోత్సవం



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం హిరేతూర్పి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామివారికి దీపాల ఉత్సవం మహోత్సవం లో హిరేతూర్పి గొల్లహట్టి సింగేపల్లి కరికెర దాసరపల్లి చిగతూర్పి కుంబర నాగేపల్లి చుట్టుపక్కల ఉన్న గ్రామాలు దీపాల మహోత్సవం లో శ్రీ ఆంజనేయ స్వామి జాతర మహోత్సవం పాల్గొన్నారు. ఈ జాతర మహోత్సవం లో గ్రామపెద్దలు, ఆలయ అభివృద్ధి ట్రస్ట్ సభ్యులు , రాజకీయ నాయకులు ప్రజలు అందరూ ఈ దీపాల మహోత్సవంలో ఘనంగా నిర్వహించారు.

## ప్రజలలో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు పరిటాల రవీంద్ర.. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : టిడిపి రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి పెనుకొండ మాజీ ఎమ్మెల్యే పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా వెంకటాపురంలోని పరిటాల రవి ఘాట్ వద్ద ఆయన సమాధికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, టీడీపీ సీనియర్ నాయకురాలు బండారు లీలావతి,శింగనమల మార్కెట్ యార్డు ఛైర్మెన్ దండు శ్రీనివాసులు పూల మాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు, పేదల పెన్నిధి ప్రజా నాయకులు రవీంద్ర కీర్తి శిఖరాలు పేరు ప్రఖ్యాతలు సూర్య,చంద్రులు ఉన్నంతకాలం అమరంగా ఉంటాయని తెలిపారు.అనంతరం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,ధర్మవరం టిడిపి పార్టీ ఇంఛార్జ్ పరిటాల శ్రీరామ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో బికెయస్ ఎంపీపీ దాసరి సునీత, టిడిపి మండల కన్వీనర్ మారుతీ నాయుడు, శింగనమల నియోజకవర్గ నాయకులు ఆకుల బాబు, జీసీ బాబు,బెస్త నారాయణ స్వామి,బండి పరుశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు.. మహిళాభివృద్ధికి నిరోధకాలు

– జిల్లా బాలికల పరిరక్షణ సమితి అధికారి వెంకటేశ్వరి



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఆడపిల్లలు చదువుతోనే ఆ ఇల్లు అభివృద్ధి చెందుతుందని, అలాంటి ఆడపిల్లలకు బాల్యవివాహాలు చేసి, మహిళాభివృద్ధి నిరోధకులుగా మారవద్దని, ఆడపిల్లల రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని జిల్లా బాలికల పరిరక్షణ సమితి అధికారి వెంకటేశ్వరి తెలిపారు. పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేకాధికారి వెంకటలక్ష్మి అధ్యక్షతన శనివారం నిర్వహించిన "జాతీయ బాలికా దినోత్సవం" లో ఆమె తో పాటు ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగరత్న, ఓఎస్సీ సఖీ సెంటర్ దుర్గా, డీఎల్ఎస్ఏ ప్రభా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరీ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం లో భాగంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. "బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్" గా మార్చడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ముఖ్య అతిథులతో పాటు చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ సురేష్ కుమార్, బాలల సంక్షేమ సమితి అవుట్ రిచ్ వర్కర్ రమాదేవి తదితరులు కూడా 1098, 181, డయల్ 100, 112 నెంబర్ల ప్రాముఖ్యత, వాటిని ఉపయోగించు కోవాల్సిన ఆవశ్యకత , పోక్సో చట్టం, బాల్య వివాహాల నిర్మూలనకై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సఖి కేంద్రం సేవలు, బాలికల హక్కులు, భవిష్యత్తులో తమ లక్ష్యాలను సాధించడానికి విద్య ప్రాముఖ్యత గురించి సూచనలు, సలహాలు ఇచ్చారు. కేజీబీవీ ప్రత్యేకాధికారి వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పిల్లల జీవితాల్లో మార్పులకు ఎంతోదోహదం చేస్తాయని తెలియజేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర , బాల్య వివాహాల నివారణ పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డ్రాయింగ్, మ్యూజికల్ చెయిర్స్ తదితర ఆటల పోటీలు నిర్వహించి, విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, పాఠశాల ఆధ్యాపక సిబ్బంది, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల 67మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గం లోని ప్రజలు తమ ఆరోగ్య సమస్యలు బాగాలేక అప్పులు చేసి ఆసుపత్రుల నందు ఆరోగ్యం చూపించుకుని తమ పరిస్థితి ఇదని తనకు అర్జీ పెట్టుకున్నారని, వారికి ఒక అన్నగా అండగా నిలిచి ముఖ్యమంత్రి శ్రీ.నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఈరోజు వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది అని తెలిపారు. ఈరోజు కేవలం మన నియోజకవర్గం లో దాదాపుగా 67మంది లబ్ధిదారులకు రూ. 16,46,316 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశామని, రాష్ట్ర స్థాయిలో ఎక్కువగా సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన నియోజకవర్గం మన గుంతకల్లు నియోజకవర్గం అని పేర్కొన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆసుపత్రి లో అనారోగ్యంతో బాధపడి ట్రీట్మెంట్ తీసుకున్న వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వారికి సహాయంగా సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్స్ చెక్కులు పంపిణీ చేయడం చాలా సంతోషకరమైన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి, గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్రకు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)





పండుగగా జరుపుకోవడం, పరిటాల రవి చేసిన సేవలకే ఇలాంటి వర్ధంతి పండుగలు చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామును పరామర్శించి, ఎమ్మెల్యే సురేంద్రబాబు విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనుచరులు రామ్మోహన్ నాయుడు, లక్ష్మీనారాయణ, వైపి రమేష్, సోముశేఖర్, మోరేపల్లి మల్లికార్జున, వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

## వివక్షతకు తావులేని సమాజం విద్యతోనే సాధ్యం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మహిళలు,ఆడపిల్లల పట్ల వివక్షత లేని సమాజ నిర్మాణం విద్యతోనే సాధ్యమవుతుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.ప్రసూన తెలియజేశారు.సమత నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా నగరంలోని శారద,కె ఎస్ ఆర్, కురుగుంట బాలికల రెసిడెన్షియల్ హైస్కూళ్లలో కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రసూన హాజరై మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యపరంగా,సామాజిక పరంగా ఎదిగెందుకు విద్య ఎంతో ఉపయోగపడుతుందని,వివక్షత లేని సమాజ నిర్మాణం కూడా దానితోనే సాధ్యమవుతుందని ఆమె అన్నారు. 1966లో ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ అధికారంలోకి వచ్చిన రోజు జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ బాలిక దినోత్సవను 2008 నుండి నిర్వహించడం జరుగుతుందని అన్నారు.భవిష్యత్తులో మీరు కూడా అలా రాణించాలని దానికి కృషి,పట్టుదలతో పాటు శాస్త్రీయపరమైన ఆలోచన కూడా తోడవ్వాలని అప్పుడు మాత్రమే మనం అనుకున్నది సాధించగలుగుతామని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. దేశంలో నెలకొని ఉన్న అశాస్త్రీయ భావజాలాన్ని రూపుమాపుటకు మీరంతా కూడా సిద్ధమవ్వాలని ఆ రకమైన ఎదుగుదల మీలో కనిపించాలని ఆమె విద్యార్థులకు సూచించారు కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు సమతా నాయకులు లక్ష్మి,కె.నాగరత్న జెవివి నగర కార్యదర్శి సాకే తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలంలోని నేటి దినపత్రిక సూర్య డైరీ క్యాలెండర్ ను వైఎస్ఆర్సిపి మడకశిర సమన్వయకర్త పలారం స్వగ్రామంలో ఈరలక్కప్ప చేతులు మీదుగా డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ లో మడకశిర సూర్య పత్రిక ఇంచార్జ్ శివకుమార్ గుడిబండ రిపోర్టర్ దేవరాజు ఆవిష్కరించారు.



# పీడితుల స్వరం పరిటాల రవీంద్ర

మనోహర్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** భూస్వామ్య, పెత్తందారుల అరాచకాలకు, యాక్షన్ విధానాలకు గురి అవుతూ దుర్భల జీవనం సాగిస్తున్న బడుగు బలహీనవర్గాల తరపున పోరాడిన యోధు డిగా, ప్రజాస్వామ్య విధానములో ప్రజలకు అండగా ప్రజా ప్రతినిధిగా సేవలందించిన జననేత,స్వర్గీయ పరిటాల రవీంద్ర అని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. స్వర్గీయ పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా స్థానిక బస్ షెల్టర్ వద్ద పరిటాల రవి చిత్రపటాన్ని ఆవిష్కరించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతాల్లో దుర్భల జీవనం సాగిస్తున్న బాధితులు పీడితులకు అండగా అలుపెరుగని పోరాటాలు చేశారని స్వర్గీయ నందమూరి తారకరామారావు పిలుపు మేరకు జన జీవన స్రవంతిలో కలసి ప్రజా ఆమోదంతో ప్రజాప్రతినిధిగా ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ఆయన ఎనలేని సేవలందించారని, పార్టీ పట్ల, ప్రజాసేవ పట్ల నిబద్ధత ద్వారా పార్టీలోనూ, రాష్ట్ర వ్యాప్తంగా గల ప్రజల మదిలో ప్రత్యేకమైన స్థానాన్ని ఆయన సాధించార న్నారు. భౌతికంగా పరిటాల రవీంద్ర లేకపోయినా రాష్ట్ర ప్రజల మనసులలో చిరస్థాయిగా ఆయన నిలిచి పోయారన్నారు. పరిటాల రవీంద్ర ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తండ్రి అడుగుజాడల్లో పరిటాల శ్రీరామ్ నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తూ ఆయన వారసునిగా ప్రజలలో గుర్తింపు పొందారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చిన మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన రామగిరి మండలం లోని వెంకటాపురం లో నిర్వహిస్తున్న పరిటాల వర్ధంతి వేడుకలు బయలుదేరారు.

# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన.. మున్సిపల్ చైర్ పర్సన్ గౌతమి



**కళ్యాణ్ దుర్గం టౌన్ మేజర్ న్యూస్ :::** నేటి దినపత్రిక సూర్య 2026 నూతన క్యాలెండర్ ను కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్ పర్సన్ గౌతమి రాజశేఖర్, కమిషనర్ భార్గవ్, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ గౌతమి మాట్లాడుతూ.. నేటి దినపత్రిక సూర్య నిజాలను నిర్భయంగా రాస్తూ, పక్షపాతంగా పార్టీలకు అతీతంగా సూర్య యాజమాన్యం పనిచేస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టిలకు తీసుకురావడానికి ప్రతినిత్యం ప్రతి విషయం ప్రచురిస్తూ మొదటి స్థానంలో సూర్య నేటి దిన పత్రిక ఉందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా పంచముఖి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



**ఓబులదేవరచెరువు,మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానం ఆవరణలో శనివారం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజుకుంట్లపల్లి గ్రామానికి చెందిన అరుణ,భూషణ్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి నూతనంగా నిర్మించిన ఉపాలయంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహానికి పురోహితులు పంచరత్న సురేష్ శర్మ స్వామి మంత్రోచ్చారణల తో వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషే కాలు నిర్వహించి, అనంతరం హోమం, అష్ట దిక్పాలకులు ప్రత్యేక పూజలు నిర్వహించారన్నారు. వేద మంత్రాలతో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి మూల విరాట్ విగ్రహాన్ని ప్రతిష్టించి, గోపూజ, గోపురం కలశ పూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారని తెలిపారు. వందలాది మంది భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసి, అన్నదానం ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు ఎబివిపి వాసుదేవ,బ్యాంక్ శీను,శివాలయం నిర్మాణ దాత రఫీ,ఆనంద్,గణేష్, జగదీష్,విశ్వనాథ, తిలక్, రఘు, యశ్వంత్, ఆసాది గణేష్, సుధాకర్, యువ సేవకులు మల్లెల రమేష్, ట్రాన్స్ కో కర్ల వేణుగోపాల్ గాజుకుంట్లపల్లి,వడ్డివారిపల్లి,ఎం కొత్తపల్లి తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం వాహనాన్ని ప్రారంభించిన
# ఎమ్మెల్యే కందికుంట

- గ్రామాల పరిశుభ్రతే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం
- ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్ న్యూస్ :** గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలన్న లక్ష్యం తోనే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్ర మాన్ని కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. శనివారం కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లి గ్రామపంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్వచ్ఛ రథం వాహనాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ జండా ఊపి ప్రారంభించడం జరిగింది. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీ లోని ప్రజలందరూ ఈ స్వచ్ఛ బండి మీ ఇల్లు వద్దకు వచ్చినప్పుడు.. మీ ఇళ్లలోని తడి పొడి చెత్తలను ఇచ్చి మీకు కావాల్సిన వస్తువులను తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు బండి మీ గ్రామ పంచాయతీలు వచ్చే రెండు రోజుల ముందు గా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నాయకులు, అధికారులతో కాసేపు చీపురు పట్టి రోడ్డున ఉడ్చారు. ఆపై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వాహన దారుడికి చెత్తను అందజేసి ఆ చెత్తకు వచ్చిన సరుకులు తీసుకొని ప్రజలకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ ను అధికారులతో చేయించారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, డిజిపిఓ సమత, ఎంపీడీవో పోలప్ప, డిప్యూటీ ఎంపీడీవో ఇబ్రహీం, పంచాయతీ కార్యదర్శి రామ మోహన్, ఇతర కార్యదర్శులు, స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, కేస్ బహావుద్దిన్, హేమలత, పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల భవిష్యత్తుకు
# బలమైన బాట

- కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి మెటీరియల్స్ పంపిణీ



**తనకల్లు, మేజర్ న్యూస్ :** ఉన్నత విద్యతోనే అత్యున్నత శిఖరాలను అధిరోహిం చవచ్చని, విద్యే పేదరికాన్ని జయించే శక్తివంతమైన ఆయుధమని తెలుగు యువత మండల అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని సీజీ ప్రాజెక్ట్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని లకు కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పదవ తరగతి మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కావిడి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యువత ముఖ్యంగా బాలికల ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఉన్నతస్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యతోనే మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలరని, బాలికలు కూడా బాలురతో సమానంగా అన్ని రంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటాలని సూచించారు. సమాజ అభివృద్ధి లో మహిళల పాత్ర అత్యంత కీలకమని, విద్యావంతులైన మహిళలు కుటుంబానికే కాకుండా దేశానికే ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి ఆటంకాలు ఎదురైనా చదువును మధ్యలో ఆపకుండా లక్ష్య సాధన కోసం కృషి చేయాలని విద్యార్థి నులకు మార్గనిర్దేశం చేశారు. కృషి, పట్టుదల, సమయపాలనతో చదివితే విజయాన్ని అందుకోవడం సాధ్యమని ప్రోత్సహించారు. ట్రస్ట్ సేవలను విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.విద్యార్థినులు అందించిన పుస్తకాలు తమ విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడతాయని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు లలితమ్మ, కళ్యాణి, కళాశాల ప్రిన్సిపాల్ సాదియా సాప్రాన్, పార్టీ మాజీ మండల కన్వీనర్ బేగం శంకర్ నాయుడు, వందే మాతరం టీం సభ్యులు బాగేపల్లి అశోక్, కుమార్, రాజశేఖర్ నాయక్, షాకీర్, శీనప్ప, తెదేపా నాయకులు, వార్డు మెంబర్ తీరుపల్లి దామోదర్, వెంకట మల్లు నాయుడు, మహబూబ్ బాషా, నాగభూషణ్ నాయక్, శ్రీరాములనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# " ధర్మవరం రైల్వేగేటు ఆర్ యు బి నిర్మాణానికి భూమి పూజ.."



**గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు-గూళ్యపాలేం స్టేషన్ల మధ్య కొత్తగా నిర్మించనున్న గుంతకల్లు పట్టణంలో నడిబొడ్డున ఉన్న ధర్మవరం రైల్వేగేటుకు సంబంధించి రోడ్ అండర్ బ్రిడ్జి (ఆర్ యూ బి) నిర్మాణాన్ని చేపట్టేందుకు స్థానిక ఎంఎల్ఏ గుమ్మనూరు జయరాం,మున్సిపల్ ఛైర్ పర్సన్ గంగాభవాని లు శంకుస్థాపన చేశారు. గుంతకల్లు-గూళ్యాపాలెం స్టేషన్ లమధ్య పట్టణంలో ఉన్న ధర్మవరంగేటు రైల్వే ట్రాఫిక్ విభాగానికి చెందిన లెవెల్ క్రాసింగ్ గేట్ నంబర్ 157ను పట్టణ ప్రజల సౌకర్యార్థం రోడ్ అండర్ బ్రిడ్జిగా మార్చేందుకు శనివారం స్థానిక ధర్మవరం గేట్ రోడ్డులో ఆడంబరంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎం ఎల్ ఏ జయరాం మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం ప్రజారంజక ప్రభుత్వమని ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. గత అర్ధశతాబ్ది కాలంగా పరిష్కారానికి నోచుకోని ధర్మవరం రైల్వేగేటు సమస్యను తమ కూటమిప్రభుత్వం పరిష్కరించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రస్తుతం రైల్వే డిపార్ట్మెంట్ వారు భూసేకరణ నిమిత్తం ప్రభుత్వ నిబంధనల మేరకు రూ. 1.80కోట్లను డిపాజిట్ చేశారని, పట్టణ మున్సిపాలిటీ జనరల్ ఫండ్ కింద మరో 2.85 కోట్ల రూపాయలను కలిపి వీలైనంత త్వరగా ధర్మవరం రైల్వే గేటును అండర్ పాస్ గా నిర్మించి ప్రజల ఇబ్బందులు పడకుండా ఆర్ యు బి నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహశీల్దార్ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, తెదేపా శ్రేణులు నారాయణ స్వామి, డాక్టర్.పత్తి హిమబిందు, రామాంజనేయులు (అంజి),ఆమ్లేట్ మస్తాన్ యాదవ్, క్రిష్ణారెడ్డి, ముక్కన్న గారి గుణశేఖర్, జనసేన నియోజకవర్గ బాధ్యులు మణికంఠ రెవెన్యూ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయాలను ఆకస్మికంగా
# తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపీడీవో

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** గ్రామ సచివాలయ సిబ్బంది పనితీరును తెలుసుకొని ప్రజలకు అందుబాటులో ఉన్నారా? లేదా? అన్న విషయాలను పరిశీలించేందుకు మండల డిప్యూటీ ఎంపీడీవో హాజీవలి శనివారం మండలంలోని దొన్నికోట, పులగం పల్లి తదితర గ్రామాల సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగానే గ్రామ స్థాయిలో ప్రజలకు అందిస్తున్న సేవలను సిబ్బంది పనితీరు బయోమెట్రిక్ కుటుంబ సర్వే పనితీరు తదితర విషయాలపై సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వ ప్రాధాన్యం

**-- స్వప్న సురక్ష కార్యక్రమంలో హరీష్ బాబు**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వప్న సురక్ష -- మహిళల ఆరోగ్యానికి సురక్ష కవచం కార్యక్రమం శనివారం ధర్మవరం పట్టణంలో పలు ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, అనంతరం ఆయన మహిళలతో మమేకమై వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని, కార్యక్రమంలో వైద్యులు అందిస్తున్న సేవల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,.. రాష్ట్ర వైద్య ఒ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలోనే ఈ స్వప్న సురక్ష కార్యక్రమం అమలవుతోందన్నారు. మహిళల ఆరోగ్యం పట్ల కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాయని, హరీష్ బాబు గుర్తు చేశారు. అదేవిధంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో మహిళల కోసం అనేక ఆరోగ్య కార్యక్రమాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. మహిళ ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం, సమాజ ఆరోగ్య మన్నారు. ఇలాంటి ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అందించిన సేవలు మహిళలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపరీక్షలు, గర్భిణీ మహిళలకు ప్రత్యేక వైద్య సలహాలు, మహిళలకు అవసరమైన పోషకాహారంపై అవగాహన, మహిళల వ్యాధులపై నిపుణ వైద్యుల సూచనలు, అవసరమైన వారికి రిఫరల్ సేవలు, అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య పథకాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణయ్య, పి.డి. నాగరాజు, టిపిఆర్ఓ విజయ భాస్కర్, వైద్య సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఫ్యామిలీ పోలీస్ కౌన్సిలింగ్ కార్యక్రమం

**- శ్రీ సత్య సాయి జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ఎంపీ ఇందిరా**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ పుట్టపర్తి డిఎస్పి ఎం పి ఇందిరా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ శాఖకు ఫ్యామిలీ పోలీస్ కౌన్సిలింగ్ సెంటర్ అను ఒక కమిటీతో ప్రారంభించడం జరిగిందని, ఈ కమిటీ ద్వారా పోలీసులు, ఫ్యామిలీ పోలీస్ కౌన్సిలింగ్ కమిటీ ద్వారా కౌన్సిలింగ్ ఇచ్చి న్యాయం చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పలు కేసులను ఈ కమిటీ విచారణ చేపట్టి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఫ్యామిలీ పోలీస్ కౌన్సిలింగ్ కమిటీలు అయిన డాక్టర్ హరి శ్రీనివాస్, రిటైర్డ్ హెడ్మాస్టర్ చలపతి, ప్రముఖ లాయర్ భార్గవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని లు మాట్లాడుతూ ఇటువంటి ఫ్యామిలీ కౌన్సిలింగ్ ఏర్పడడం ఎన్నో కుటుంబాలకు ఒక మంచి జీవితాన్ని ఇస్తాయని తెలిపారు. ప్రతినెల శనివారం ఈ కార్యక్రమం నిర్వహించ బడుతుందని, ధర్మవరం డివిజన్ పరిధిలోని 10 పోలీస్ స్టేషన్లో వచ్చే ఫిర్యాదులను అనగా కేవలం కుటుంబ సమస్యలు భార్యాభర్తల గొడవలు మాత్రమే స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నాణ్యమైన కౌన్సిలింగ్ మాత్రమే తాము ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్, పాత్రికేయులు రాఘవ, శక్తి టీం సభ్యులు రవీంద్ర నాయక్, గౌరీ సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు భద్రత కల్పించడమే మా ధ్యేయం

**- శ్రీ సత్యసాయి జిల్లా మహిళా డిఎస్పి ఇందిరా**




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : బాలికలకు భద్రత కల్పించడమే మా ధ్యేయమని శ్రీ సత్యసాయి జిల్లా మహిళా డిఎస్పి, ధర్మవరం సబ్ డివిజన్ ఇంచార్జ్ డిఎస్పి ఇందిరా తెలిపారు. ఈ సందర్భంగా వారు బాలికల దినోత్సవంను పురస్కరించుకొని పట్టణంలో జడ్పీ గర్ల్స్ హైస్కూల్, గర్ల్స్ కాలేజ్, వివిధ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీలతో పట్టణంలో పలు కూడలిల ద్వారా ర్యాలీని నిర్వహించారు. అనంతరం కాలేజీ సర్కిల్లో మానవహారాన్ని ఏర్పాటు చేశారు. తదుపరి వారు మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలపై దాడులు అధికంగా అవుతున్నాయని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు చాలా కఠినంగా ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ సునంద, వివిధ పాఠశాలలు కళాశాలల ప్రిన్సిపల్, కరెస్పాండెంట్లు, విద్యార్థినీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పరిటాల రవీంద్ర వర్ధంతికి తరలిన రూరల్ తెలుగు తమ్ముళ్లు





**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** దివంగత నేత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా ధర్మవరం రూరల్ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి పెద్ద ఎత్తున టిడిపి నేతలు వెంకటాపురానికి తరలి వెళ్లారు. ఉదయం ధర్మవరం నియోజకవర్గ0 క్లస్టర్ ఇంచార్జ మహేష్ చౌదరి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో పార్టీ కార్యాలయంలో రూరల్ టీడీపీ నేతలు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు బేడ్లు పంపిణీ చేశారు గొట్లూరు గ్రామంలో ఉన్న అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమంలో టిడిపి రూరల్ నేతలు పాల్గొన్నారు. అనంతరం వెంకటాపురం పెల్లి పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. వెంకటాపురంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పరిటాల సిద్ధార్థ తో కలసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గొట్లూరు సింగల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు, మండల కన్వీనర్ లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి విజయసారథి, గొట్లూరు శ్రీనివాసులు, విజయ్ చౌదరి,జంగం నరసింహులు, ఏలు కుంట్ల రమణ,భాస్కర్ చౌదరి,తలారి వెంకటలక్ష్మి, పోతుకుంట రవి, అమర సుధాకర, ఏలు కుంట్ల రామ్మోహన్, గుత్తా సూర్యనారాయణ, వరదరాజులు, శ్రీనివాస్ రాజు, గరడంపల్లి చంద్ర, తదితరాలు పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర విగ్రహానికి ఘన నివాళులర్పించిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్..



రామగిరి మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, అమరవీరుడు, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా రామగిరి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మండల కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిటాల రవీంద్ర విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పరిటాల రవీంద్ర అంటే వ్యక్తి కాదని ఒక చరిత్ర అని, అనునిత్యం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై కృషిచేసిన మహోన్నత వ్యక్తి అని రామగిరి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అలాగే పరిటాల రవీంద్రుని ఆశయాలను కొనసాగిస్తూ మన పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ ప్రజల గుండెల్లో పరిటాల రవీంద్ర చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి పథంలో సాగుతున్నారని ఆయన కొనియాడారు.

## పశువైద్య శిబిరాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు బృందం



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** ఈ నెల 19 వ తేదీ నుండి బుక్కరాయసముద్రం మండలంలో ప్రారంభమైన పశు ఆరోగ్య శిబిరాల్లో భాగంగా శనివారం వడియంపేట గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈశిబిరాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. ప్రేమచంద్, అనంతపురం ఉప సంచాలకులు డా. రమేష్ రెడ్డి. బుక్కరాయసముద్రం సహాయ సంచాలకులు డా రత్న కుమార్ మండల పశువైద్యాధికారి డా.గోవింద రాజు పరిశీలించారు. ఈ శిబిరంలో 18 దూడలకు, 1,040 గొర్రెలకు డివోర్మింగ్ మందులు ఇవ్వటం 8 పశువులకు గర్భ కోశ వ్యాధులకు మరియు 22 పశు వులకు సాధారణ చికిత్సలు చేశారు. గ్రామ పరిధిలో ఆధునిక పద్ధతులతో పొట్టేళ్ల పెంపకం జరుపుకుంటున్న వెంకటేశు కు చెందిన ఫారం ను, నాటుకోళ్ళ పెంపకం ను జేడీ పరిశీలించి వారు పాటిస్తున్న పద్ధతులను తెలుసుకొని అభినందించారు.

## వైభవంగా సంఘాలప్ప స్వామి ఊరేగింపు

**పోలీసుల భారీ బందోబస్తు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రాయపల్లి గ్రామంలో వెలసిన శ్రీ సంఘాలప్ప స్వామి ఊరేగింపు కార్యక్రమం శనివారం సాయంత్రం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఎర్రాయపల్లి నుండి స్వామివారిని ఊరేగింపుగా ధర్మవరం రూరల్ మండలం వసంతపురం గ్రామానికి తరలించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ వేడుకను పురస్కరించుకుని ముదిగుబ్బ సీఐ శివరాముడు, బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఊరేగింపు సాగే మార్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సిబ్బందితో కలిసి భద్రతా చర్యలు పర్యవేక్షించారు. వేడుక ప్రశాంతంగా ముగిసేలా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించింది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర పై ప్రజలకు అవగాహన కల్పించాలి




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్వర్ణంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం పై ప్రజల లకు విస్తృత స్థాయిలో అవగాహనా కల్పిచాలని మాజీ యంపిపి నిమ్మల విద్యాధరణి అన్నారు. గోరంట్ల పంచాయతీలోని కసిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఎంపీడీవో కమలాబాయి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీపీ నిమ్మల విద్యా ధరణి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లి భాగస్వామ్యం చేయాలని, ప్రజలు కూడా వ్యక్తి గత శుభ్రత పాటిస్తూ మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్, టిడిపి సీనియర్ నాయకులు రాజారెడ్డి, వృషభ దేవుడు, శంకర, చాంద్, ఉమా శంకరతో పాటు సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల భద్రత ఆటో డ్రైవర్ల బాధ్యత...!



తాడిపత్రి, మేజర్ న్యూస్: ప్రయాణికులను భద్రంగా సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చే బాధ్యత ఆటో డ్రైవర్ లేదే అని తాడిపత్రి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మసో త్సవాల్లో భాగంగా పుట్లూరు మండల పరిధిలోని కడవకల్లు గ్రామంలోశనివారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎం.వి. ఐ- రాజగోపాల్ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరి కి లైసెన్సులు, వాహన పత్రాలు, డ్రైవర్ యూనిఫామ్ కచ్చితంగా కలిగి ఉండాలని అన్నారు. రోడ్లపై సిగ్నల్స్ క్రాస్ చేయవద్దని డ్రైవింగ్ చేయు సమయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అలాగేఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకో రాదని, మద్యం సేవించి ఆటో నడపరాదు అని, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ఆటోలను నడపాలని సూచించారు. అలాగే హెల్మెట్,సీట్ బెల్ట్, మైనర్ డ్రైవింగ్, తదితర వాటి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆడపిల్లల అవసరం సమాజానికి ఎంతైనా ఉంది..

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



పుట్టపర్తి. మేజర్ న్యూస్: - ఆడపిల్లల అవసరం సమాజానికి ఎంతైనా ఉందని శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం పేర్కొన్నారు. జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని శనివారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి గణేష్ కూడలి వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు, బాలికలతో కలిసి రెలి నిర్వహించారు. అనంతరం అక్కడ మానవహారం నిర్మించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఆడపిల్లల యొక్క అవసరం సమాజానికి ఎంతైనా ఉందని, నేడు ఆడపిల్లలు మగ పిల్లలతో సమానంగా అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారన్నారు. ఒక ఆడపిల్ల పదిమంది మగపిల్లలతో సమానమన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగరాజు, సిహెచ్ఓ శివరాం, డిప్యూటీ డెమో సుబ్రహ్మణ్యం తో పాటు సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిబ్బందికి సూచించారు.

## హీరేహాళ్‌లో స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు






డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి ప్రజలంతా మామేకం కావాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు.. శనివారం హీరేహాళ్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో నూతనంగా ఏర్పాటుచేసిన స్వచ్ఛ రథన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు... అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలు పట్టణాలను స్వచ్ఛందంగా తీర్చిదిద్దేందుకు కూటమి సర్కార్ నడుం బిగించిందని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతైనా అవసరమని తెలిపారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోడసలపల్లి హనుమంత్ రెడ్డి , పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి , ఎంపీడీవో దాసా నాయక్, ఈ ఓ ఆర్ డి యోగానంద, పరిపాలన అధికారి బలరాం రావు, ఎంపీటీసీ సభ్యులు తలారి గంగాధర్, మొండి మల్లికార్జున, నాయకులు శంకర్, భీమ్లింగ, మా కాశి వెంకటేశ్, బోయ నాగ, బీరుగుడా తిప్పే స్వామి, నీలాప్ప, గంట వెంకటేష్, అంజి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సమాజ, ప్రజల ప్రయోజనాలకే

# స్వచ్ఛరథం కార్యక్రమం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పరిసరాలు, సమాజ పరిశుభ్రత,స్వచ్ఛత నిర్మాణానికి. వ్యర్థంగా పారవేసి వ్యర్థాల ద్వారా ప్రజలకు కొద్ది పాటి ఆదాయ కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా స్వచ్ఛ రథం అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. మండలానికి నూతనంగా మంజూరైన స్వచ్ఛ రథం వాహనాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన, పరిశుభ్రమైన సమాజ నిర్మాణం కొరకు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్, రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నా యన్నారు. చెత్త నుండి సంపద సృష్టించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గృహస్థులకు కొద్దిపాటి ఆదాయ కల్పన, ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని లక్ష్యంతో గృహస్తులు పారవేసే వ్యర్థ పదార్థాలైన ఇనుము, అట్టపెట్టెలు, పేపర్లు, పుస్తకాలు, ప్లాస్టిక్ బాటిల్లు, తదితర వస్తువులను ప్రభుత్వ అనుమతి పొందిన స్వచ్ఛ రథం నిర్వాహకులు సేకరించి ప్రభుత్వం నిర్దేశించిన ధరల మేరకు వాటికి నిత్యావసర వస్తువులను అందివ్వడం జరుగుతుందని తెలిపారు. తద్వారా గృహస్తులు వ్యర్థాలను వృథా చేయక ఆదాయ మార్గాలుగా వినియోగించుకుని అవకాశం లభిస్తుందన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత లో భాగస్వాములు అయ్యే అవకాశం ఉంటుందన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛారతం పర్య టించి వ్యర్థాలను సేకరిస్తుందని పేర్కొన్నారు. వీటికి సంబంధించిన పర్యటనల వివరాలు గ్రామస్తులకు ముందుగానే తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పంచాయతీ రాజ్ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, డీజీపీఓ సమతా మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సత్యసాయి జిల్లాకు మూడు స్వచ్ఛ రథం వాహనాలు మంజూరయ్యాయని, రాష్ట్ర విద్యా వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సూచనల మేరకు మండలానికి ఒక వాహనాన్ని కేటాయించడం జరిగిందన్నారు. రాష్టంలోని అన్ని మండల కేంద్రాలకు ఇటువంటి వాహనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మంజుల దేవి, సర్పం చ్ లక్ష్మీదేవి చెంద్రాయుడు, ఏపీవో రవి, ఏ పి ఎం హేమలత, ఎంఈఓ రమణ ప్ప, పలువురు మండల స్థాయి అధి కారులు, ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

### ఇష్టారాజ్యాంగా పోస్టులను

# భర్తీ చేసి..

### మాకు సంబంధం లేదంటున్నారు

**-జిల్లా బీసీ సంక్షేమ హాస్టల్లో ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ వర్కర్ల పోస్టుల్లో అక్రమాలపై విచారణ కొనసాగానే ?**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టల్లో ఖాళీగా ఉన్న వర్కర్ల పోస్టులను.. విజయవాడకు చెందిన ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ ద్వారా గత నాలుగైదు నెలల క్రితం దాదాపు 20 నుంచి 22 పోస్టులను భర్తీ చేశారు. ఆ పోస్టుల భర్తీ పారదర్శకంగా..అక్రమాలకు తావు లేకుండా భర్తీ చేయాల్సి ఉండగా. రాజకీయ సిఫార్సులు, లక్షల రూపాయిలు డబ్బులు ఇచ్చిన వారికే ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ ద్వారా హాస్టల్స్ వర్కర్ల పోస్టులను కట్టబెట్టారు. అయితే పోస్టుల భర్తీ సమయంలోనే.. డబ్బులు ఇచ్చి.. పోస్టులు పొందిన వారితో.. బీసీ సంక్షేమ శాఖ అధికారులు లేక, ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ నిర్వాహకులు చెప్పారో తెలియదు కాని... హాస్టల్స్ వర్కర్ల పోస్టుల కోసం ఎక్కడ ఎవరూ డబ్బులు తీసుకోలేదని చెప్పాలని.....ఎవరైనా అడిగితే మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎంపీ సిఫార్సులతో పోస్టులు ఇప్పించుకున్నామని చెప్పాలని ముందే వారికి దిశ నిర్దేశం చేశారు.పోస్టుల భర్తీలో అక్రమాలు జరిగా బయటకు రావడంతో ఏజెన్సీ ద్వారా విధుల్లో వర్కర్లు లక్షలాది రూపాయిలు డబ్బులు చెల్లించిన విషయం చెబితే.. ఎక్కడ పోస్టులు పోతాయోనని భయపడుతూ... బయటకు మాత్రం ఎక్కడ డబ్బులు ఇవ్వలేదని చెబుతున్నారు. అయితే వర్కర్ల పోస్టుల భర్తీలో డబ్బులు వసూళ్లు, వర్కర్ల పోస్టులను ఏ నిబంధనల ప్రకారం భర్తీ చేశారని జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి అడిగితే... ఆమె స్పందింస్తూ వర్కర్ల పోస్టుల భర్తీ మాకు సంబంధం లేదని.. పూర్తిగా థర్డ్ పార్టీ ఏజెన్సీలకే సంబంధమని, మాకు హాస్టళ్లల్లో వర్కర్ల కొరత ఉంటే...ఏజెన్సీ ద్వారా రాష్ట్ర బీసీ సంక్షేమ కార్యాలయం నుంచి వచ్చిన వర్కర్ల జాబితా ఆధారంగానే జిల్లాలోని హాస్టళ్లల్లో పనులు చేయించుకుంటున్నామని తెలిపారు. మేము జిల్లా కార్యాలయం ఏ ఒక్క వర్కర్‌ను రికమెండ్ చేయలేదు, ఎలాంటి జాబితాను పంపలేదని తెలియజేశారు. అయితే ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ నిర్వాహకులతో అడిగితే.. అనంతపురము జిల్లాలో బీసీ సంక్షేమ హాస్టళ్లల్లో ఖాళీగా ఉన్న వర్కర్ల పోస్టులను.. జిల్లా బీసీ సంక్షేమ కార్యాలయం నుంచి వచ్చిన జాబితా ప్రకారమే వర్కర్లను చేర్చుకున్నామని తెలియజేశారు. ఇలాంటి పోస్టుల భర్తీలో ఒకరిపై ఒకరు చెబుతున్నారంటే అక్రమాలు ఏ స్థాయిలో అర్థమవుతుంది. వర్కర్ల పోస్టుల్లో అక్రమాలపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించి పూర్తి స్థాయి విచారణ జరిపితే అసలు నిజాలు వెలుగులోకి రానున్నాయి.

# అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**- 2026-27 సంవత్సరంకు ఐదవ తరగతి,**
**ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో నూతన అడ్మిషన్లు**
**- 6,7,8,9,10 తరగతులలో ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం**
**- ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కే జయలక్ష్మి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 16 అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2026 - 27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశ పరీక్ష కు విద్యార్థుల నుండి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కే జయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో నూతన ప్రవేశాలకు, 6,7,8,9,10 తరగతులలో పాఠశాలలో ఖాళీ సీట్లకు రూ.100 అపరాధ రుసుముతో హెచ్ టిటిపిఎస్. ఏపీ బ్రాగ్ సెట్. ఏపీసిఎఫ్ఎస్. ఇన్ ద్వారా విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ నెల 20 నుండి ఫిబ్రవరి 19 లోపు విద్యార్థులకు దరఖాస్తు చేసుకునే గడువు ఉంటుందని తెలిపారు. అన్ని తరగతులలో విద్యార్థుల సీట్ల కేటాయింపు ఎస్సీ కేటగిరి1కు 5 శాతం , క్యాటగిరి 2కు 32.5 శాతం, క్యాటగిరి 3కు 37.5 శాతం, ఎస్టీలకు 4 నాలుగు శాతం, బిసి క్యాటగిరి సి కు 11 శాతం, బీసీలకు 5 శాతం, ఓసీలకు 3 శాతం రిజర్వేషన్లు ఆధారంగా రాష్ట్ర అంబేద్కర్ గురుకుల సొసైటీ కార్యాలయం నుంచి విద్యార్థుల సీట్ల ఎంపిక జరుగుతుందని కన్వీనర్ జయలక్ష్మి తెలిపారు. పదవ తరగతిలో బాలికలకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో గురుకుల పాఠశాలలో ఖాళీ సీట్లు లేవని, బాలురకు రొల్ల పాఠశాలలో ఎస్సీ క్యాటగిరి 3లో 16 సీట్లు, ఎస్టీలకు 2, ఓసీలకు 2 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణిత వయస్సు ఆధారంగా వెబ్ సైట్లో సరిచూసుకొని దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.



## ఆటో బోల్తా ఒకరి మృతి..

పుట్టపర్తి.మేజర్ న్యూస్:- పుట్టపర్తి మండలంలోని పెడపల్లి నుంచి నిడుమామిడి కి వెళుతుండగా శుక్రవారం రాత్రి ఆటో బోల్తా పడింది. రాత్రి 8 గంటల సమయంలో కుక్క ఆటోకు అడ్డురావడంతో ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలోఆటో డ్రైవర్ సోమశేఖర్ (35) తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. ఇక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం బెంగుళూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యన మృతి చెందాడు. డ్రైవర్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. పెడపల్లిలో కూలీలను దింపి నిడిమామిడికి వెళుతుండగా ప్రమాదం జరిగినట్టు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పెనుకొండకు తరలించడం జరిగిందని రూరల్ ఎస్సై క్రాంతి తెలిపారు.

# తిమ్మమ్మ మర్రిమానును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**- ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే కందికుంట**



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గూటిబైలు గ్రామంలో వెలసిన తిమ్మమ్మ మర్రిమాను ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరుగుతోందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శనివారం మండలంలోని తిమ్మమ్మమ్రిమాను వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అక్కడ సమస్య లను కమిటీ సభ్యులని అడిగి తెలుసుకున్నారు. ఈశ్వరమల్లె అటవీ ప్రాంతంలో తిమ్మమ్మ మర్రిమాను ఉండటం గర్వించదగ్గ విషయమని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఈ మర్రిమాను గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించడం మన అందరి కృషితో ఫలితం ఫలించిందని తెలిపారు. కమిటీ సభ్యులు మీ వంతు సహాయ సహకారాలు అందించుటకు కృషి చేస్తే నా వంతు టూరిజం శాఖ, అటవీ శాఖ అధికారుల సమన్వయంతో అభివృద్ధి చేయుటకు భరోసా ఇచ్చారు. తిమ్మమ్మ మర్రిమాను దగ్గర కోనేరు, నరసింహ స్వామి దేవాలయం, శివాలయం, పర్యాటక యాత్రికులకు కనువిందు చేసేలా అభివృద్ధి చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని ప్రజలు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు తమ సమస్యలపై లిఖితపూర్వకంగా వినతిపత్రా లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేవేంద్ర నాయక్, ఎంపీడీఓ పార్థసారథి, మండల సర్వేయర్ ప్రభంజన రెడ్డి,టీడీపీ కన్వీనర్ శ్రీరాములు నాయుడు, పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, వి ఆర్ ఓ లు నాగరాణి, దీపిక, వెంకటనారాయణ, ఇనాయతుల్లా, సర్పంచ్ విష్ణుమూర్తి, మర్రిమాను కమిటీ సభ్యులు వెంకట నారాయణ, శ్రీనివాసులు, శ్రీహరి నాయుడు, రమణ, నారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర"

**అనంతపురం, మేజర్ న్యూస్** ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జరిగింది. జనవరి 2026 నెల థీమ్ "జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర" ను పురస్కరించుకొని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం విజయ్ శ్రీ వైద్య విద్యార్థులని మరియు పారిశుధ్య కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ పరిశుభ్రమైన టాయిలెట్స్ మరియు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ గురించి సూచనలు ఇచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ షారోన్ సోనియా మాట్లాడుతూ విద్యార్థులని పరిసరాల శుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గారు యూజీ మరియు పీజీ వైద్య విద్యార్థుల చేత మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ శాంతిరెడ్డి, అనాటమీ విభాగాధిపతి డాక్టర్ ఉమా మహేశ్వర్ రావు, అనాటమీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్ర, ఎస్ పి ఎం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆది నటేష్, మైక్రో బయాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉమ, ఫార్మకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పద్మ శ్రావణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లలిత భవాని, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, యుజీ, పీజీ విద్యార్థులు, పారిశుధ్య సిబ్బంది,కార్మికులు తదితరులు పాల్గొన్నారు. జనవరి 23 వ తేదీన 16వ నేషనల్




ఓటర్స్ డే సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ గారి ఆధ్వర్యంలో డాక్టర్లు, సిబ్బంది మరియు విద్యార్థులు ఓటర్ల ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

# విజయం దిశగా ఆంధ్ర జట్టు..

**మూడవరోజు విజృంభించిన ఆంధ్ర బౌలర్లు..**
**191 పరుగులకు కుప్పకూలిన విదర్భ..**
**93/1 పరుగులు చేసిన ఆంధ్ర**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి అనంత క్రీడా వేదికగా ఆర్డిటి స్టేడియంలో జరుగుతున్న ఆంధ్ర వర్సెస్ విదర్భ రంజి మ్యాచ్ ఆసక్తికరంగా సాగుతోంది. మూడవరోజు ఆంధ్ర బౌలర్ లు విజృంభించడంతో తొలి ఇన్నింగ్స్ లో ఆధిపత్యం కొనసాగించిన విదర్భ జట్టు మూడవరోజు 191 పరుగులు చేసి కుప్ప కూలింది. ఆంధ్ర బౌలర్ సాయి తేజ 4 వికెట్లు పడగొట్టాడు. 259 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆంధ్ర జట్టు ఆట ముగిసే సమయానికి



93 పరుగులు చేసి ఒక వికెట్ కోల్పోయింది. ఆంధ్ర బ్యాట్స్మెన్ రషీద్ 65 బంతుల్లో 8 ఫోర్ లతో 50 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మరో బ్యాట్స్మెన్ భరత్ 79 బంతుల్లో 3 ఫోర్లతో 27 పరుగులు చేసి మరో ఎండ్ లో అజయంగా నిలిచాడు. చివరి రోజు ఆదివారం ఆంధ్ర జట్టు మరో 162 పరుగులు చేయాల్సి ఉంది. ఇండియన్ సెలెక్టర్ ప్రజ్ఞాన్ ఓజ, ఏసీ ఏ సెలక్షన్ కమిటీ చైర్మన్ ప్రసాద్, మ్యాచ్ ను పర్యవేక్షించారు.

## ఆర్ట్స్ కళాశాలలో

# జాతీయ సదస్సు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ప్రభుత్వ కళాశాల అటానమస్ వృక్షశాస్త్ర విభాగం వారు ఎస్ కే పి ప్రభుత్వ కళాశాల గుంతకల్ వారి పీఎం ఉష నిధులతో, బ్లాక్బక్ ఎడ్యుకేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో సంయుక్తంగా ఒకరోజు జాతీయ సదస్సును నిర్వహించారు. దీనికి గాను రెడ్స్ ఎన్జీవో వ్యవస్థాపకురాలు భానుజ హాజరై ప్రకృతి వ్యవసాయం పద్ధతుల మెలకువల వలన పరిశ్రమల వ్యవస్థాపన ఎలా చేసుకోవచ్చో తెలియజేశారు. ప్రవీణానాయుడు తోట, ఈ ఎన్ వి ఐ ఎస్ సీఈఓ, హైదరాబాద్ బి ఐ ఆర్ ఏ సి, ఇంక్యుబేషన్ సెంటర్, ఇన్నోవేషన్ ఐడియాల ద్వారా విద్యార్థులు ఎలా పారిశ్రామికవేత్తలుగా ఎదగవచ్చో తెలియజేశారు. చిన్న చిన్న బిజినెస్ ఐడియాలు వారికున్న సైన్స్ పరిజ్ఞానం నుంచి ఎలా ఉపయోగించకొనవచ్చో తెలియజేసి హాజరైన వారందరిలో ఉత్సుకతను రేకెత్తించారు . ఆచార్య రవిప్రసాద్ రావు, వృక్షశాస్త్ర విభాగం, ఎస్కేయూ అనంతపురం, ఈ సదస్సులో వ్యవస్థాపకృత నర్సరీ పెంపక విధానం కేస్ స్టడీ గా తీసుకొని, ఆపరిజ్ఞానంతో వ్యాపార ఆలోచనలను అమలు చేయవచ్చో, దాని ద్వారా ఉపాధిని ఎలా పొందాలో, ఆర్థిక ప్రగతికి దోహదం చేయొచ్చో తెలియజేశారు. దీనికి కావలసిన సూచనలను,



మెలకువలను, క్షుణ్ణంగా తెలియజేశారు. చివరిగా విద్యార్థులు చర్చా కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొని సూచనలను తీసుకున్నారు. ట్రాన్స్ ఫర్మేషన్ ఆఫ్ సైంటిఫిక్ నాలెడ్జ్ టు ఎంట్రప్రెనూరియల్ ఇన్నోవేషన్ అను సదస్సు అంశం ద్వారా అతిథి వక్తలు పలువిధాలుగా ఆసక్తికరంగా చైతన్యవంతంగా విద్యార్థుల్లో ఆలోచనలను వెలిగించారు అని డా. శ్రీదేవి, కన్వీనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర వృక్ష శాస్త్ర విభాగం సిబ్బంది ఎం. విష్ణుప్రియ , పి. అక్బర్ భాష, డి. రఘురాములు, కె వై నారాయణ పాల్గొన్నారు. సదస్సును నిర్వహించినందుకు డా.పి. పద్మశ్రీ ప్రిన్సిపల్, డా. సహదేవుడు వైస్ ప్రిన్సిపల్ వృక్ష శాస్త్ర విభాగం సిబ్బందిని అభినందించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## పట్టణాభివృద్ధే

# నా ధ్యేయం

**- సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కాలవ**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలో మౌళిక సదుపాయాలు కల్పించి , పట్టణాభివృద్ధి చేయడమే నా ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని 8 వార్డులో శనివారం ఆయన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వివిధ వార్డుల్లో గడిచిన ఆరు నెలల కాలంలో రూ.1.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ రెండు వార్డుల పరిధిలోని సిమెంట్ కాంక్రీట్ రహదారుల ఏర్పాటుకు రూ.27 లక్షలు ఖర్చు చేసినట్లు వివరించారు. అలాగే అంతర్గత రోడ్డుతో పాటు మురికు కాలువలు లేని ప్రాంతాలకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రూ.23 కోట్ల వ్యయంతో మురికి కాలవల నిర్మాణానికి ప్రత్యేక నిధులు తీసుకొస్తున్నట్లు తెలియజేశారు. రాయదుర్గం పట్టణ పరిశు భ్రత కోసం ఏడాది కాలంలో 24 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించామన్నారు. మీ దీవెనలతో శక్తి వంచన లేకుండా పట్టణాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నన్ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండి క్రిష్ణమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, గుద్దుటి లావణ్య, లోకేష్, పురుషోత్తం, టంకశాల హనుమంతు, బూదూరు తిప్పేస్వామి, సంపత్ కుమారి, కొండాపురం శ్రీనివాసులు, రాజశేఖర్, యల్లప్ప, దబ్బడి శివ, పద్మజ, పైతోట రామాంజి, వై. వెంకటేశులు, బంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులను వేధించే నరేందర్ రెడ్డిని కాపాడడం అనాగరిక చర్య

**- బాధిత మహిళల పక్షాన చివరి వరకు పోరాటం చేస్తాం**
**- బియస్పాపి ఇంచార్జి సాకే వినయ్ కుమార్**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం ఐసిడిఎస్ కార్యాలయంలో దళిత మహిళ అంగన్వాడీ టీచర్‌పై జరిగిన అసభ్యకర వ్యాఖ్యలు, అవమానకర ప్రవర్తన సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేశాయని బహుజన సమాజ్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే వినయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఒక్క రోజు, ఒక్క సంఘటన కాదు... ఏళ్ల తరబడి కొనసాగుతున్న అక్రమాలు, దౌర్జన్యాలకు నిదర్శనం అని స్పష్టం చేశారు.కమ్యూనిటీ కోఆర్డినేటర్?గా పనిచేస్తున్న నరేంద్ర రెడ్డి మద్యం సేవించి విధులకు హాజరవడం, మహిళా ఉద్యోగులను లైంగికంగా వేధించడం అమానుషమన్నారు. అంగన్వాడీ కార్యకర్తల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం, ఇవ్వకపోతే బెదిరింపులకు పాల్పడటం, సెల్?ఫోన్ డేటా--మెసేజీలను తొలగించడం వంటి తీవ్ర ఆరోపణలు గతంలోనే అనేకసార్లు వెలుగులోకి వచ్చాయి అని గుర్తు చేశారు.ఈ అక్రమాలపై అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు ఇప్పటికే జిల్లా కలెక్టర్?, ఐసిడిఎస్ పీడీ, ఆర్డీవో కార్యాలయాలలో అర్జీలు, ఫిర్యాదులు ఇచ్చినా ఒక్క చర్య కూడా లేకపోవడం వెనుక పెద్ద రక్షణ వలయం ఉందా? అనే అనుమానం వ్యక్తమవుతోందని అన్నారు. .బహుజన్ సమాజ్ పార్టీ ఎప్పుడూ బాధితుల పక్షానే నిలుస్తుందని, ముఖ్యంగా దళిత మహిళలు, అంగన్వాడీ కార్యకర్తల గౌరవానికి భంగం కలిగితే అది పార్టీపై దాడిగా భావించి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. మహిళల హక్కులకు అండగా నిలబడటం మా బాధ్యత అని, ఆ బాధ్యత నుంచి ఎప్పటికీ వెనక్కి తగ్గేది లేదన్నారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ సాకే వినయ్ నరేంద్ర రెడ్డి పై వెంటనే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు.మహిళలను దూషించిన ఘటనపై మహిళా దౌర్జన్య నిరోధక చట్టాల కింద కేసులు నమోదు చేయాలి ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం స్పందించకపోతే అంగన్వాడీ సంఘాలు, మహిళా సంఘాలతో కలిసి ధర్మవరం కేంద్రంగా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ సహాయ కార్యదర్శి గుమ్మలకుంట నరేంద్ర కార్యకర్తలు సురేష్, సాకే విజయ్ పాల్గొన్నారు.

# మంత్రి ఇలాకాలో మహిళా ఉద్యోగులపై వేధింపులా?

**- ఐసిడిఎస్ కోఆర్డినేటర్ నరేందర్ రెడ్డి పై ఆగ్రహం**
**- సరెండర్ చేయాలని సిడిపిఓ నీ కోరిన హరీష్ బాబు**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: మహిళలను సొంత సోదరీమణులుగా భావించే మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇలాకాలో మహిళా ఉద్యోగులపై తోటి మగ ఉద్యోగి అసభ్యకరంగా వేధింపులకు గురిచేయడం, డబ్బులు రిమాండ్ చేయడం క్షమించరానిది.... అటువంటి కాంట్రాక్టు ఉద్యోగి నరేందర్ రెడ్డి మంత్రి ఇలాకాలో పని చేయడానికి వీలు లేదు.... తక్షణమే కాంట్రాక్టు పద్ధతుల పనిచేసే కోఆర్డినేటర్ నరేందర్ రెడ్డిని సరెండరు చేయాలని మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు డిమాండ్ చేశారు. శనివారం నేటి దినపత్రిక సూర్య లో ధర్మవరం ఐసిడిఎస్ లో ఒక్క మ(మృ)గాడు మహిళా ఉద్యోగులపై అసభ్యకర వ్యాఖ్యలు అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడిన సంగతి తెలిసిందే. దీంతో హరీష్ బాబు ఐసిడిఎస్ కార్యాలయాన్ని సందర్శించి మహిళా ఉద్యోగులను అసభ్యకరంగా మాట్లాడుతూ డబ్బుల కోసం డిమాండ్ చేస్తూ చిత్రహింసలు గురి చేస్తున్న విషయాన్ని అంగన్వాడీ కార్యకర్తల ద్వారా తెలుసుకున్నారు. ఒక్కగానొక సందర్భంలో విచారణ కోసం వెళ్లిన హరీష్ బాబుపై కూడా నరేందర్ రెడ్డి మాట్లాడిన తీరును పలువురు తప్పుపట్టారు. మమ్ములను నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు... చిన్న స్థాయి మహిళ అంగన్వాడీ టీచర్లపై ఏ స్థాయిలో దురుసుగా ప్రవర్తిస్తూ అసభ్యకర వ్యాఖ్యలు చేసి ఉంటావో స్పష్టంగా తెలుస్తోందని నరేందర్ రెడ్డి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. స్థానిక సిడిపిఓ లక్ష్మికి ఫోన్ చేసి నరేందర్ రెడ్డిని తమ నియోజకవర్గంలో పనిచేయడానికి వీలులేదని... తక్షణమే తమ నియోజకవర్గంలో పనిచేయకుండా సరెండర్ చేయాలని హరీష్ బాబు పేర్కొన్నట్లు తెలుస్తోంది. అందుకు తగిన మంత్రిగారి లెటర్ కూడా సమర్పిస్తానని పేర్కొన్నట్టు తెలుస్తోంది. ఏది ఏమైనా నరేందర్ రెడ్డి వ్యవహార శైలినీ జిల్లా వ్యాప్తంగా మహిళ ఉద్యోగులు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసే పరిస్థితి నెలకొంది. బిజెపి పుణ్యాన నరేందర్ రెడ్డి అరాచకాలు, మహిళావేధింపులు ఫుల్ స్టాప్ పడినట్లు అవుతుందని అంగన్వాడీ వర్కర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి విశేషంగా పంచామృత అభిషేకం. విశేషంగా పుష్పాలంకరణ, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి ప్రాకారోత్సవము నిర్వహించారు. సందర్భంగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద్ వినియోగము. అన్న ప్రసాద్ సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాద స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు అభిషేకలు చేయించుకుని మొక్కుబడును తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల రవికి ఘనంగా నివాళులర్పించిన గోరంట్ల తెలుగు తమ్ముళ్లు

గోరంట్ల, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి పరిటాల రవీంద్రకు గోరంట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన 21వ వర్ధంతి సందర్భంగా గోరంట్ల తెదేపా నాయకులు పార్టీ కార్యాలయం నుండిపెనుగొండ వెళ్లి అయన విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వర రావు ఆయన కలసి పెనుగొండ ప్రభుత్వం హస్పెటల్ రోగుల పాలు బ్రేడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా అయన ప్రజలకు పార్టీ కార్యకర్తలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ బాలకృష్ణ చౌదరి, కార్యదర్శి నరేష్, యువ నాయకులు నిమ్మల శ్రీధర్, అచ్చుత్ చౌదరి ప్రకాష్, రావినాయక్, మహేంద్ర, ప్రతాప్ నాయుడు, సుభాన్, శ్రీశైలం శ్రీనివాస్ తో పాటు ఇతరులు పాల్గొన్నారు



## పరిటాల రవీంద్ర ఘాటుకు నివాళులర్పించిన టిడిపి యువ నాయకులు మారుతి ప్రసాద్ ,శ్రీధర్ నాయుడు..



రామగిరి మేజర్ న్యూస్: మాజీ మంత్రి స్వర్గీయ పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా రామగిరి మండలం వెంకటాపురంలో శనివారం రామగిరి మండలం టిడిపి యువ నాయకులు మారుతి ప్రసాద్, శ్రీధర్ నాయుడు పరిటాల రవీంద్ర ఘాటుకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఘాటుకు పుష్పాలతో నివాళులర్పించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. పరిటాల రవీంద్ర మరణించి నేటికి 21 సంవత్సరాలు అయినప్పటికీ ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా అమరుడై ఉన్నాడని దానికి సాక్షాత్కారం ఈ అభిమానమే అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఉంతకల్లులో ముగిసిన ఇమ్మర్షన్ శిక్షణ తరగతులు



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : ఐవిఆర్ఎస్ కాల్స్ లో తక్కువ ప్రగతి సాధిస్తున్న గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారులు, డిప్యూటీ ఎంపీడీవోలకు ఉంతకల్లు స్థానిక శిక్షణ కేంద్రంలో మూడు రోజుల రెసిడెన్షియల్ విలేజ్ ఇమ్మర్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహిశీచడమైనది.ఈ శిక్షణ కార్యక్రమం నకు జిల్లాలో 25మంది పిడిఓఎస్, 14 డిప్యూటీ ఎంపీడీవోలు ఇక్కడ మూడు రోజులు గ్రామంలోనే ఉండి, ఇంటింటి చెత్త సేకరణ చెత్త దిబ్బలను, రోడ్డు మార్జిన్లలో ఉన్న పశువుల దిబ్బలను తొలగించు విషయం గురించి, తడిచెత్త ద్వారా వర్మీ కంపోస్ట్ తయారీ, పొడి చెత్తను వేరుచేసి రీసైకిల్ చేయుట గురించి మరియు చెత్తను తడి పొడి చెత్తగా వేరుచేసి హరిత రాయబారులకు ఇవ్వడం పై ప్రజలకు అవగాహన కల్పించే విషయంపై శిక్షణ పొందడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్టేట్ అబ్జర్వర్ సత్యవాణి శిక్షణ కార్యక్రమాన్ని తనిఖీ చేయడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమము డిస్టిక్ కోఆర్డినేటర్ సౌజన్య కుమారి మరియు జిల్లా రిసోర్స్ పర్సన్స్ వరలక్ష్మి, షాకిర్ భాష చక్కగా నిర్వహించడం జరుగుతున్నది. సర్పంచ్ ముక్కన్న మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి ఇంటింటి చెత్త సేకరణ ఈ స్థాయికి తీసుకురావడానికి ప్రజాప్రతినిధులు, ఎంపీడీవో డిప్యూటీ ఎంపీడీవోలు గ్రామస్థాయి అధికారులుగా పంచాయతీ సెక్రెటరీ, డి పి ఆర్ సి టీం వారు చాలా రోజులు శ్రమించి గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండడం చాలా అవసరం అని తెలియజేశారు. రాష్ట్ర పరిశీలకులుగా అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ భాస్కర్, డిప్యూటీ ఎంపీడీవోరమణ, పంచాయతీ కార్యదర్శి పల్లవి, డిపిఆర్సి, సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమలో పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమం తమకు ఎంతగానో ఉపయోగపడినదని గ్రామ పంచాయితీ అభివృద్ధి అధికారులు, డిప్యూటీ ఎంపీడీవోలు తెలియజేశారు.

## రాకెట్ల పీ.హెచ్.సి ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం




ఉరవకొండ, మేజర్ న్యూస్ : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటితో బాలికల్లో శారీరక, మానసిక అనర్థాలు చోటు చేసుకుంటాయని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ ఎండి షఫీ తెలిపారు. శనివారం రాకెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది జనవరి 24వ తేదీన జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బాలికలకు చట్టాలను గురించి తెలిపి వారికి అవగాహన కల్పిస్తున్నట్లు గుర్తు చేశారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ఎండి షఫీ మాట్లాడుతూ నిర్దేశిత వయస్సు దాటకముందే అమ్మాయిలకు పెళ్లిళ్లు చేస్తున్నారని, దీంతో బాలికలు చదువుకు దూరం అవుతున్నారని చెప్పారు. అంతేకాకుండా బాల్య వివాహాలతో పోషకాహార లోపం, అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని అవగాహన కల్పించారు. బాలవివాహాలకు దూరంగా ఉండి ప్రతి ఒక్కరు బాగా చదువుకోవాలని దిశా నిర్దేశం చేశారు. బరువు తక్కువగా ఉంటే ఐఎఫ్ఏ మాత్రలు ఇవ్వాలని, వారి పట్ల భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల చేత బేటి బచావో, భేటీ పడావో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, పిడి చంద్రశేఖర్, ఏఎన్ఎం ఆశాజ్యోతి, ఆశా కార్యకర్తలు, పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో, వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాణాధికారి సి. ఎన్ తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే లక్ష్మీ సమేత నరసింహ స్వామి వారి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిపై కొలువుదీర్చారు. సతీ సమేత శ్రీవారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి, తదుపరి స్వామి వారిని ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపారు. నరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, తదనంతరం శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమంటపములో కొలువుదీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, రామకృష్ణ, సత్య, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్, దండా వెంకటేశులు, నరసింహులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజకీయ శాస్త్ర విభాగాధిపతి డా బి గోపాల్ నాయక్ అధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్, డా కె ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. డా కె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతు భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఓటు, ఓటింగ్ విలువ గురించి అవగాహన కల్పించడానికి ముఖ్యంగా యువ ఓటర్లను ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడానికి ప్రజాస్వామ్య దేశంలో ఓటు యొక్క ప్రాముఖ్యతను ఓటు హక్కు మాత్రమే కాకుండా ప్రతి పౌరుని బాధ్యత కూడా అని, నిజాయితీ, సమర్థులైన నాయకులను ఎన్నుకోవడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి ప్రతి ఓటుకు ఉందని ఉద్ఘాటించారు. డా బి గోపాల్ నాయక్, మట్లాడుతూ కొత్తగా అర్హత కల్గిన యువకులు తాము ఓటు నమోదు చేసుకోవాలని, బాధ్యతాయుతంగా ఓటు వేయాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతామని, తమ ఓటు హక్కును నిర్భ యంగా, పక్షపాతం లేకుండా వినియోగించు కుంటామని సామూహిక ఓటరు ప్రతిజ్ఞతో కార్యక్రమం ముగిసిందని తేలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, డా ఎస్ చిట్టెమ్మ, ఎ కిరణ్ కుమార్, ఎస్ పావని, ఎం భువనేశ్వరి, వి హైమావతి, ఎం సరస్వతి, జి మీనా, జి ధనుంజయ తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి - ఎంపీడీవో

**కనేకల్, మేజర్ న్యూస్ :** పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో విజయసింహారెడ్డి ప్రజలకు సూచించారు. కనేకల్ మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సంపూర్ణ పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమాలను మండల అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కనేకల్ పట్టణంలోని బస్టాండ్ సర్కిల్?లో అధికారులు ప్రజలతో కలిసి పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయరాదని, బహిరంగ మూత్ర, మల విసర్జనను పూర్తిగా నిషేధించాలని తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా పబ్లిక్ టాయిలెట్లను వినియోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని వివరించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ప్రతి మూడో శనివారం వ్యక్తిగత మరియు సామాజిక పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అని పేర్కొంటూ, పరిశుభ్రతపై ప్రజల్లో బాధ్యతా భావం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.



ఈ సందర్భంగా స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి, పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కనేకల్ సర్పంచ్ ఫ్లోరెన్స్ నిర్మల, తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయసింహారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, జి ఎస్ డిప్యూటీ ఎంపీడీవో షేక్షావలి, రీసర్వేడిటీ విజయ్ కుమార్, వీఆర్వో రుద్రప్ప, పంచాయతీ రికార్డు అసిస్టెంట్ మారుతి, బిల్ కలెక్టర్ వరదరాజులు, వెల్ఫేర్ సర్మాస్ వలి, డిజిటల్ అసిస్టెంట్ నరేష్, సచివాలయాల ఉద్యోగులు, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బెలుగుప్ప మండలంలో వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీలు 85 శాతం పూర్తి

**పాల్గొన్న వైఎస్ఆర్సిపి జిల్లా ప్రతినిధి, మండల నాయకులు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : బెలుగుప్ప మండలంలో యలగల వంక, శ్రీరంగాపురం, నక్కలపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీలు ఏర్పాటు విషయంపై శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా వైయస్సార్ జిల్లా ప్రతినిధి వీరన్న పాల్గొనగా మండల కన్వీనర్ మచ్చన్న, జడ్పిటిసి మమతా త్రిలోక్ రెడ్డి, సర్పంచ్ మారుతి రెడ్డి, రమేష్, మారుతి, రామి రెడ్డి, నాయకులు శ్రీనివాసులు, రాజశేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసులు, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొనీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రతినిధి మాట్లాడుతూ టిడిపి 18నెలల పాలనలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి రానీయకూడదనీ, పార్టీని నిర్వీర్యం చేయాలని, గ్రామాల్లో జరగబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీని పోటీలలో నిలబడకూడదని, టిడిపి పార్టీ భయానకలు సృష్టిస్తున్నారని, వైఎస్ఆర్సిపి పార్టీని ఎప్పుడు పటిష్టంగా ఉంటుందని, ప్రతి గ్రామంలో కూడా తిరిగి వైయస్సార్ పార్టీలో అంకితమై పనిచేయడానికి ప్రజలు వస్తున్నారని, మండలంలో గ్రామ కమిటీలు 85 శాతం



పూర్తయ్యాయని, మిగిలిన మూడు కమిటీలు ఎన్నుకోవడం జరుగుతుందని కమిటీలను పూర్తి చేస్తామని అన్నారు. ఉరవకొండ నియోజకవర్గం వై విశ్వేశ్వర రెడ్డి నాయకత్వంలో గ్రామ కమిటీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పార్టీని ముందుకు తీసుకుపోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాయింట్ కలెక్టర్‌ను కలిసిన ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** అనంతపురం నూతన జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ను ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతన కలెక్టర్ కు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప ఆధ్వర్యంలో టిడిపి ఎస్సీ సెల్ చిన్ని కృష్ణయ్య, మహేష్ రాజు మధు జాయింట్ కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు నిర్మూలించాలని కొన్ని గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలపై అంటరానితనం నిర్మూలించేందుకు అధికారులు దృష్టి సాధించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ భూ సమస్యలు ఎక్కువ ఉన్నాయని జాయింట్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఎస్సీ, ఎస్టీ భూములపై ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప జాయింట్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.



# ఎస్టీయు క్యాలెండరు ఆవిష్కరించిన ఎంఈఓ ఉమాపతి



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్టియు మండల శాఖ ఉమాపతి ఆధ్వర్యంలో క్యాలెండరు ఆవిష్కరించారు. ఏం ఈ ఓ ఉమాపతి, క్లస్టర్ హెచ్ఎం అమరనాథ్ లను ఎస్టియు మండలశాఖ ఉపాధ్యాయులు నారాయణ, పి ఎస్ హెచ్ ఎం సిద్దేశ్వర్, ఆనందరాజు, హనుమంతరాయుడు, రంగనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఉమాపతిని పూలమాల శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీఎస్ హెచ్ ఎం మారెప్ప, లక్ష్మి, లక్ష్మీదేవి, జొనాథ్ శ్యామలమ్మ, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మంపల్లి పాఠశాలకు మైక్ సెట్ వితరణ



శెట్టూరు, మేజర్ న్యూస్ : బాలికా దినోత్సవం సందర్భంగా శెట్టూరు మండలం లక్ష్మంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అపురూపమైన కానుక అందింది. విద్యార్థుల విన్నపాన్ని మన్నించి, వారి సాంస్కృతిక ప్రదర్శనలు మరియు ప్రార్థన కార్యక్రమాల కోసం సుమారు రూ.14,000లు విలువైన మైక్ సెట్?ను బద్దే నాయక్ పాఠశాలకు శనివారం విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది ప్రధానోపాధ్యాయులు?సామ్య నాయక్ (ఉపాధ్యాయులు)?శాంతా దేవి, లక్ష్మీదేవి, సురేఖ, గీతావాణి, ఫహీమా, వన్నూరుస్వామి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బెలుగుప్ప గ్రామంలో వేగంగా డ్రైనేజీ పనులు

**పరిశీలించిన నాయకులు, కార్యదర్శి**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో ఈశ్వరప్ప ఇంటి నుండి వినాయక నగర్, ఎస్సీ కాలనీ, చాకలి వీధి నుండి రామేశ్వరం దేవాలయం వరకు సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు వేగంగా జరుగుతున్నాయి, ఈ పనులను టిడిపి జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య, పంచాయతీ కార్యదర్శి మంజు డ్రైనేజీ పనులను శనివారం పరిశీలించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో దాదాపు 60లక్షల రూపాయలు సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజురయ్యాయని తెలిపారు. నిర్మాణ పనులు నాణ్యతతో, త్వరగా నిర్మించాలని కాంట్రాక్టర్ అంజికి సూచించారు.



# ఉచిత కంటి వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి

**యువర్స్ ఫౌండేషన్**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం నిర్వహించే ఉచిత ఐఒఎల్ కంటి వైద్య శిబిరమును పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా స్వాతి క్లినిక్ లో శిబిరమునకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి దాతలుగా శీలం సావిత్రమ్మ, శీలం శ్రీరాములు, వారి కుమారుడు శీలం జయప్రకాష్, కోడలు శీలం రమ్య నాగిని, వారి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. కావున పట్టణ, గ్రామీణ పేద ప్రజలు పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9440248192 లేదా



9959331224 సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార దర్శి రమేష్ బాబు, క్యాంపు చైర్మన్ రాధాకృష్ణ, డాక్టర్ సుబ్బారావు, పోలా ప్రభాకర్, చాంద్ బాషా, బాబు, సత్రశాల మల్లికార్జున, బండి నాగార్జున, వైకే శ్రీనివాసులు, సుంకుసుకుమార్, కౌన్సిలర్ కేత లోకేష్, బాలం ఆదిశేషులు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# వైయస్ఆర్సీపీ విస్తృతస్థాయి సమావేశం

**-- వైయస్సార్సీపి నాయకులు**



నల్లచెరువు, మేజర్ న్యూస్ :వైఎస్ఆర్సిపిని బూత్ స్థాయి నుండి బలోపేతానికి కృషి చేయాలని వైయస్సార్సీపి కదిరి ఇంచార్జ్ మక్బూల్ అహ్మద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల కన్వీనర్ మండెం రవి కుమార్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన వైయస్సార్సీపీ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా ఇంచార్జ్ మక్బుల్ అహ్మద్గా, రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చాంద్ బాషా, మండల పరిశీలకులు శ్రీకాంత్ రెడ్డి విచ్చేశారు. మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వీరికి ఘన స్వాగతం పలికారు. వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మక్బుల్ అహ్మద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసుకోవడమే తమ లక్ష్యమని, గ్రామస్థాయి నుండి పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా లేరని దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ వైయస్సార్సీపి పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దగ్గిందన్నారు. సమావేశంలో ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, కే రమణారెడ్డి, సర్పంచులు విష్ణువర్ధన్ రెడ్డి, యూసుఫ్పీ, సియర్ నాయకులు బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి, వెంకటరెడ్డి,. వైయస్సార్ టియుసి కన్వీనర్ ఖాదర్ వలీ, ఎస్సీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ హైటెక్ రమణ, పంచాయతీరాజ్ జిల్లా కార్యదర్శి అక్బర్, వైస్ కన్వీనర్ రఫీ, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నాగభూషణ, రైతు విభాగం మండల అధ్యక్షుడు సూర్య శేఖర్ రెడ్డి, అక్కులప్ప, జెసిబి సూరి రెడ్డి, తవలంమర్రి గ్రామ కన్వీనర్ఎం .కృష్ణారెడ్డి, ఉబిచర్ల గ్రామ కన్వీనర్ సుబ్బారెడ్డి, మండల మహిళా కన్వీనర్ గౌరమ్మ, మాజీ డైరెక్టర్ ఆదిమూర్తి, మైనార్టీ నాయకులు నజీర్బా, బావా ఖాన్, మహమ్మద్ రఫీ, ఖాదర్ వలీ, ప్రభాకర్ లతోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల, బాలికలకు 2కే,3కే రన్ పోటీలు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని బాల, బాలికలకు 2కె,3కె రన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. జనవరి 26 ఆదివారం ఉదయం 7గం, లకు ఈ పోటీలు ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. మొదట 3కె రన్ అనంతపురం రోడ్డులోని ధ్యాన శివుడి విగ్రహం నుండి పట్టణంలోని గాంధీ సర్కిల్ వరకు నిర్వహిస్తారు.3కె రన్ లో పాల్గొనే వారు వయసుతో నిమిత్తం లేకుండా పాల్గొనవచ్చు. అలాగే2కె రన్ 6 నుండి10 వ తరగతి బాల, బాలికలకు మార్కెట్ యార్డ్ నుండి గాంధీ సర్కిల్ వరకు ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుంది. గెలుపొందిన విజేతలకు 3కె రన్ లో 1వ. 5 వేలు, 2వ.4వేలు, 3వ.3వేలు, 4వ.2వేలు,5వ. వెయ్యి రూపాయలు బహుమతులు ప్రధానం చేస్తారు. అలాగే 2కె రన్ విజేతలకు 1వ.3వేలు, 2వ. 2,500,3వ.2వేలు, 4వ. 1,500,5వ. వెయ్యి రూపాయలు బహుమతులు ప్రధానం చేస్తారు. అలాగే 2కె, 3కె రన్ విజేతల తర్వాత ఐదుగురికి కన్సోలేషన్ బహుమతుల కింద ఐదు వందల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల బాల బాలికలు పట్టణ ప్రజలు పాల్గొనాలని ఎమ్మెల్యే జేసీ పిలుపునిచ్చారు.

# వైయస్సార్సీపి నాయకుని పరామర్శించిన వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** యాడికి మండల కేంద్రంలో వైఎస్ఆర్ సీపీ నాయకుడు బొంబాయి రమేష్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి యాడికి లో ఉన్న రమేష్ నివాసానికి వెళ్లి శనివారం పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సువార్త స్వస్థత మహాసభలను జయప్రదం చేయండి

**-- రెవ. కె.అనంత్ కుమార్ పిలుపు**



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఈనెల 28,29 తేదీ(బుధ, గురువారా) ల్లో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ లో సాయంత్రం 5.30 గంటల నుండి నిర్వహించే "సువార్త స్వస్థత మహాసభ"లను జయప్రదం చేయాలని కణేకల్లు క్రాస్ లో ఉండు బేతాని పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ.డా.కె. అనంత కుమార్ క్రైస్తవ సోదరులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని హోసన్నా ప్రార్థనా మందిరంలో శనివారం ఆయన వివిధ చర్చిల పాస్టర్లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సువార్త స్వస్థత మహాసభలకు నంద్యాల యేసు కృప మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ అందనం సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. అలాగే 29వ తేదీ ఉదయం 10 గంటలకు రాయదుర్గం హొసన్నా మందిరంలో సేవకుల సదస్సులో బైబిల్ ట్రైనింగ్ అయిన సేవకులకు ఆర్డినేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు కుటుంబసభ్యులతో కలిసి సభలకు వచ్చిన వారికి ఆటో చార్జీలు, వ్యక్తిగతంగా వచ్చిన వారికి ట్రావెలింగ్ చార్జీలు కూడా ఇస్తామన్నారు. అయితే సభలకు వచ్చే వారు ముందుగా రూ.50లు చెల్లించి పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. సభలకు వచ్చిన వారందరికీ విందు భోజనం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవ ఆదాం, బసవరాజు, థామస్, యెషయా, అనిల్ జాషువా, ప్రభాకర్, పాస్టర్లు ధనరాజ్, మస్తాన్, హరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు

**- డిపో మేనేజర్ సత్యనారాయణ**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ధర్మారం ఆర్టీసీ డిపో ఆవరణములో రోడ్డు భద్రత మాసరోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. పోలా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ శిబిరమును నిర్వహించడం జరిగిందని దాదాపు 30మంది దాకా రక్తదానం చేశారని తెలిపారు. అనంతరం డ్రైవర్స్ డే సందర్భంగా డిపో మేనేజర్ డ్రైవర్లకు పుష్పాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రక్తదానం ఇచ్చిన వారికి సర్టిఫికెట్లను, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు కేత నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కౌన్సిలర్ కేతా లోకేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి నుండి వైసీపీని బలోపేతం చేయండి

**విస్తృతస్థాయి సమావేశంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు మారెన్న**



కనేకల్, మేజర్ న్యూస్ : కణేకల్లు మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక దృష్టి దృష్టి పెట్టి గ్రామ స్థాయి నుండి పార్టీని బలపతం చేయాలని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న అన్నారు. కనేకల్లు మండల స్థాయి విస్తృత సమావేశం స్థానిక కార్యాలయం నందు శనివారం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉషారాణి, మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో కమిటీల ఏర్పాటు, అనుబంధ విభాగాల పునర్వ్యవస్థీకరణ అంశాలపై చర్చించారు. అన్ని గ్రామాల్లో పార్టీ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని నేతలు సూచించారు. అధికార పార్టీ చేపడుతున్న దౌర్జన్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు గ్రామస్థాయిలో మరింత చురుకుగా పనిచేసి ప్రజలకు అండగా నిలవాలని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నేతలు, పార్టీ కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం తనిఖీ చేసిన వైద్యాధికారి



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని శనివారం బోనాలు వైద్యాధికారి శ్రీలక్ష్మి తనిఖీ చేశారు. పిల్లలు ఆరోగ్యాలపై పౌష్టికాహారం పంపిణీ పై అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రం పరిసరాల ప్రాంతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఇబ్బంది పాల్గొన్నారు.

# నేడు జరిగే సమావేశంకు హాజరుకాండి



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు నేడు జరిగే సమావేశానికి హాజరుకావాలని మండల కన్వీనర్ ఆర్ రామాంజనేయులు తెలిపారు. మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు నేడు అనగా ఆదివారం 25వ తేదీ సాయంత్రం 5గంటలకు ఉద్దేహాల్ గ్రామంలో సమావేశం ఉంటుంది. గ్రామ కమిటీల గురించి మాట్లాడడానికి మీటింగ్ జరుగుతుందని కావున అన్ని గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

# మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం..

**- ప్రధానశాఖల అధికారులు డుమ్మా.**
**- అధికారులు తీరుపై మండిపడ్డ ప్రజాప్రతినిధులు.**



కుందుర్పి(మేజర్ న్యూస్) ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రతిమూడు నెలలకు ఒకసారి నిర్వహించి మండల సర్వసభ్య సమావేశాన్ని మండల అధ్యక్షురాలు కమలా నాగరాజు అధ్యక్షతన శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు.ఎంపీడీవో మాధవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి మండల ఉపాధ్యక్షులు భీశీరెడ్డితో పాటు పలు ప్రధానశాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.సమస్యల పరిష్కారంకోసం చర్చించ దానికి ఏర్పాటుచేసే సర్వసభ్య సమావేశానికి రెవిన్యూశాఖ ప్రధాన అధికారులతో పాటు ముఖ్యమైనశాఖ అధికారులు డుమ్మా కొట్టడంతో సభ మొక్కుబడిగా సాగింది. ప్రతి మండలసర్వసభ్య సమావేశానికి అధికారులతో పాటు మీడియాకు సమాచారం ఇచ్చే అధికారులు ఈసమావేశా సమాచారాన్ని మీడియా మిత్రులకు అందించడంలో నిర్లక్ష్యం చేశారు. సమావేశానికి సమాచారం అందకపోవటం తోనే అధికారులు రాలేదా? అనే విమర్శలు లేకపోలేదు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో తాగునీటి పరిస్థితి అధ్వానంగా ఉందని తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి శాశ్వత నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడు తూ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేకసంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో పలుశాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులను విస్మరిస్తున్నారని,ఈపద్ధతి మానుకోవాలంటూ సభదృష్టికి తీసుకునివచ్చారు.కొన్ని గ్రామాల్లో నూతనగృహాలు మంజూరు చేయడంలో హౌసింగ్ అధికారుల పనితీరును తప్పుపట్టారు. నిత్యంరైతులు ఇబ్బందులు ఎదుర్కొనే విద్యుత్ శాఖతో పాటు పలుశాఖల అధికారులు సమావేశానికి రాకపోవడంతో ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు.అనుభవం కలిగినటువంటి ఎంపీడీవో అధికారి చర్యలుతీసుకొని మండలంలో పైసమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# జేసీ నివాసంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**- వేడుకల్లో పాల్గొన్న శ్రీ వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు**



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో జెసి నివాసంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో శ్రీ వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ లింగమయ్య పాల్గొన్నారు. నారా లోకేష్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్వీ ప్రసాద్ రెడ్డి, వాల్మీకి సేవాదళ్ ఉపాధ్యక్షులు ఆది, పుష్ప నారాయణరెడ్డి, నీలకంఠేశ్వర్ రెడ్డి, గంగరాజు, ఎస్సీ ఎస్టీ రాష్ట్ర అధ్యక్షులు పెద్దిరాజు, లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై దాడులకు నిరసనగా 26న ఆందోళనలు

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి**




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :సామ్యవాద--లౌకిక విలువలను రాజ్యాంగం నుంచి తొలగించాలని ఆర్?ఎస్?ఎస్ కోరుతుంటే, ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర మంత్రులు మౌనం వహించడాన్ని నిరసిస్తూ జనవరి 26న రాజ్యాంగ పరిరక్షణ దినంగా సిపిఐ శ్రేణులు జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి నిరసనలతో పాటు రోడ్లెక్కాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి పిలుపునిచ్చారు.

శనివారం సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు సి. మల్లికార్జున, జె. రాజారెడ్డి లతో కలసి నారాయణస్వామి మాట్లాడుతూ దేశంలో అన్ని మతాలు, కులాలకు సమాన హక్కులు ఉండాలన్నదే రాజ్యాంగ సారాంశమని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వామపక్షాల విజయం కోసం ప్రజలు సంఘటితంగా ముందుకు రావాలని కోరారు.

అనంతపురం పట్టణంలో భూకబ్జాలు పెరుగుతున్నాయని, రాజకీయ ప్రమేయంతో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. చట్టాన్ని కాపాడాల్సిన యంత్రాంగం బలవంతులకు వత్తాసు పలకకుండా పేదలకు న్యాయం చేయాలని డిమాండు చేశారు. న్యాయం జరగకపోతే సిపిఐ పేదల పక్షాన పోరాటానికి దిగుతుందని హెచ్చరించారు. ప్రస్తుత కూటమి పాలనలో రైతులు, నిరుద్యోగులు,కార్మికులు విద్యార్థి, యువజనలకు వరిగిందేమిలేదని పాలనా పరంగా ఏ వర్గానికి లాభ సాటి ఫలాలు లేవన్నారు. ప్రజా పోరాటాలకు సిపిఐ పూనుకుంటుందని నారాయణస్వామి పేర్కొన్నారు.

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ శ్రీశైలం జలాశయం నుంచి 40 టిఎంసిలు జిల్లాకు తీసుకొచ్చామని జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ ధీమాగా చెబుతున్నారు జిల్లాలో సాగు ఆయకట్టు ఎందుకు పెరగ లేదని మల్లికార్జున కేశవ్ ను ప్రశ్నించారు. 40 టిఎంసిలు ఏక్కడికి వెళ్లాయని ఆయనే జిల్లా ప్రజలకు చెప్పాలన్నారు. ఎ ఒక్క ఎకరాకు సాగు నీరు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. తెచ్చిన అరకొర సాగు నీరు పొలాలకు మళ్లించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. 3 లక్షల ఎకరాలకు నీళ్ల ఇవ్వాల్సి ఉండగా కాలువలకే పరిమితమైందన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండు చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తలారి నారాయణస్వామి, కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య,బి.రమణయ్య,శ్రీశైలం రాజేష్ గౌడ్, ఈ.కుళ్లాయిస్వామి, నగర సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు, మంజునాథ్ పాల్గొన్నారు.

# పరిటాల రవీంద్ర ఘాట్ కు నివాళి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మాజీ మంత్రి, స్వర్గీయ పరిటాల రవీంద్ర వర్ధంతి రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, కుమారులు పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ్ , కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి అనంతపురం రూరల్ మండల ఎంపీడీవో పి దివాకర్, డిప్యూటీ ఎంపీడీవోలు వెంకట నాయుడు, శ్రీధర్ రావు, పంచాయతీ అభివృద్ధి అధికారులు హిదయతుల్లా, సర్దార్ వలి, నరేంద్ర, మల్లికార్జున, పవన్ తదితరులు వెంకటాపురంకు వెళ్లి పరిటాల ఘాట్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను మర్యాదపూర్వకంగా కలిసి పలకరించారు.

# ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయిలో అమలు అయ్యే విధంగా అధికారులు పనిచేయాలి.

**- తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**



మడకశిర, మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయిలో అమలు అయ్యే విధంగా అధికారులు పనిచేయాలని తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఉపాధి హామీ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా కార్యాలయం వద్ద శనివారం ఉపాధి హామీ అధికారులు,పీ ఆర్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో గ్రామాలలో అమలయ్యే విధంగా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. అనంతరం ప్రభుత్వ కళాశాల మైదానంలో అభిమన్యు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ ప్లేయర్లకు జెర్సీలను వారు అందజేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ నాగేంద్ర, మండల కన్వీనర్ నాగరాజు, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, క్లస్టర్ ఇంచార్జ్ రవికుమార్, అధికారులు పాల్గొన్నారు.

# పరిటాల రవీంద్ర కు ఘనంగా నివాళులు అర్పించిన ఎస్ జె ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత సాకే జయరాముడు

**రాప్తాడు మేజర్ న్యూస్** :దివంగత నేత పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా వెంకటాపురంలో పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద ఘనంగా గజమాలతో తెదేపా నాయకులు ఎస్ జె ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత సాకే జయరాముడు పరిటాల రవీంద్ర కు స్థానిక తెదేపా నాయకులతో కలిసి శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిటాల రవీంద్ర ఆశయాలను ప్రతి ఒక్క తెగప కార్యకర్త కొనసాగించాలని బడుగు బలహీన వర్గాల కోసం పోరాటాలు చేసిన మహానీయుడు పరిటాల రవీంద్ర అని కొనియాడారు జోహార్ పరిటాల రవీంద్ర అంటూ తెదేపా నాయకులు నినాదాలు చేశారు . ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆలదపల్లి యూత్ క్రికెటర్స్ టోర్నమెంట్ ప్రారంభించిన సీఐ



అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 24: మండల పరిధిలోని ఆలుదపల్లి గ్రామం నందు ఆలద పల్లి యూత్ క్రికెటర్స్ 2026 టోర్నమెంట్ ను స్థానిక నాయకులు జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కో కన్వీనర్ మంజు తారక్ మరియు స్థానిక రూరల్ సిఐ రాజ్ కుమార్ చేతుల మీదుగా టోర్నమెంటు ను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సర్వసాధారణం ఒకరికొకరు అన్యోన్యంగా కలిసిమెలిసి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించుకోవాలన్నారు. అలానే మొదటి బహుమతి దాతలు మంజు తారక్ 20వేల రూపాయలు, ద్వితీయ బహుమతి దాతలు సీనియర్స్ ఆటగాళ్ల తరపున ప్రకటించినట్లు వారు తెలిపారు. కార్యక్రమం కు అన్నదాన దాతలు రంగనాథ్, లోకేష్, టీ షర్ట్ దాతలు వినయ్ గౌడ కనకనపల్లి వారి నుండి అలానే సప్లయర్స్ దాతలు హనుమంతరాయప్ప వీరందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు క్రికెట్ క్రీడాకారులు తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ రాజకుమార్, జడ్పిటిసి నరసింహా మూర్తి, మంజు తారక్ లకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ టోర్నమెంటుకు అత్యధికంగా క్రీడాభిమానులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## చదువుతో కుటుంబాల అభివృద్ధి సాధ్యం



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** చదువుతో కుటుంబాల అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్క బాలిక బాగా చదువుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్లు పద్మావతి కృష్ణవేణి పేర్కొన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా గుంతకల్ పట్టణంలోని సరోజినీ నాయుడు బాలికోన్నత పాఠశాలలో బాలికల విద్యా ప్రాముఖ్యత, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు గురించి శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలికలు చదువు కోవడం వల్ల ఆ కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు. చదువు పిల్లలను అభివృద్ధి బాటలో నడిపిస్తుశీదని పేర్కొన్నారు. అదేవిధంగా పోషకాహారం, హక్కులు, భాద్యతలు, వైద్య సంరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని తహశీల్దార్ బాబురావు, ఎంపీడీఓ రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రం నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం పై అంగన్వాడి సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం పిల్లల హాజరు, పిల్లలకు అందిస్తున్న టువంటి పోషకాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తో కలిసి జాతీయ బాలికల దినోత్సవం, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓలు సునీతమ్మ, పద్మనాభరెడ్డి, సర్పంచ్ రహమతుల్లా, ఎంఈఓ కృష్ణ నాయక్, ఏపీఎం సూర్యనారాయణ, వైద్యాధికారి మహేశ్వర మారుతి, పంచాయతీ కార్యదర్శి శివమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, ఉపాధ్యాయులు ముంతాజ్ అలీ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల దినోత్సవం పై అవగాహన ర్యాలీ

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు తాసిల్దార్ రామనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు ఓటర్ల దినోత్సవం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిర్వహించిన అనంతరం మానవహారం, ఓటరు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు నిండిన యువతీ, యువకులు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు వేయడం ఒక బాధ్యత అని ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును భయము లేకుండా స్వేచ్ఛగా వినియోగించాలని పిలుపు నిచ్చారు. అలాగే ఓటు హక్కును వినియోగిద్దాం మన ఉనికిని తెలియ చేద్దాం.మన ఓటే మన భవిష్యత్తు..బలమైన దేశాన్ని సృష్టించేది మన ఓటు.ఓటు వేయడం మార్చినట్లయితే నిన్ను నువ్వు మరచినట్టే అని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, టిడిపి అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గుర్రంకొండ తిరుపాల్,జూనియర్ అసిస్టెంట్ జ్యోతి, ఎలక్షన్ ఆపరేటర్ మంజునాథ్, పాఠశాల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



### హంద్రీనీవా పథకాన్ని తెచ్చింది

# ఎన్టీఆర్.. 
## ఆ పూర్తి చేస్తున్నది
# ముఖ్యమంత్రి చంద్రబాబు



హంద్రీనీవా సిఈ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి

రూ.6.80 కోట్ల రూపాయలతో హంద్రీనీవా

ఈ నూతన కార్యాలయం నిర్మాణానికి భూమి పూజ

హంద్రీనీవా ద్వారా జిల్లా రూపురేఖలు మారుతున్నాయన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం మేజర్ న్యూస్:** హంద్రీనీవా అనే పథకానికి మొదట శ్రీకారం చుట్టింది టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ అయితే.. దానిని పూర్తి చేస్తున్నది ముఖ్యమంత్రి చంద్రబాబు అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని హెచ్చెల్సీ కాలనీలో హంద్రీనీవా ముఖ్య ఇంజనీర్ కార్యాలయానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భూమి పూజ నిర్వహించారు. రూ.6.80 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న భవనానికి శనివారం ఆయన హంద్రీనీవా అధికారులతో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో ఇక్కడ ఎస్.ఈ కార్యాలయం ఉండేదని సిఈ కార్యాలయం ఇప్పటివరకు లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో ఈ కార్యాలయం వచ్చిందన్నారు. ఇక్కడ కార్యాలయం రావడానికి సీఈ నాగరాజు శర్మ ఎంతో కృషి చేశారని అభినందించారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు సాగు, తాగునీరు అందించాలని ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీఆర్ హంద్రీనీవా పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనిని పూర్తి చేస్తున్నారన్నారు. ఇప్పటికే అనంతపురం జిల్లాలో అన్ని చెరువులు నింపుతూ కుప్పం వరకు నీరు తీసుకెళ్లారన్నారు. జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మారుస్తూ.. దేశంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. హంద్రీనీవా రాకతో జిల్లా రూపురేఖలు మారిపోయాయన్నారు. కేవలం అభివృద్ధి నినాదంతోనే తాము ముందుకెళు తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హంద్రీనీవా ఎస్. ఇ రాజా స్వరూప్ కుమార్, ఎక్స్ ఎన్ ఎస్ ఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. శ్రీనివాసులు, హెచ్ ఎల్ సి ఎస్ ఇ సుధాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులు నాలుగు రోజులు సెలవు!!

### ఏటీఎంల వద్ద ఫోన్‌పే మోసాలపై రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ హెచ్చరిక!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** బ్యాంకులకు ఇవాళ నుంచి వరుసగా నాలుగు రోజులు సెలవులు ఉండనున్న నేపథ్యంలో, ఏటీఎం ల వద్ద అపరిచిత వ్యక్తుల ద్వారా జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనంతపురం టౌన్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. అనంతపురం నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఫోన్?పే, గూగుల్?పే లావాదేవీల పేరుతో మోసాలు పెరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఏటీఎం వద్దకు వచ్చి తమ వద్ద నగదు లేదని, ఫోన్?పే ద్వారా డబ్బులు పంపిస్తామని చెప్పి నగదు తీసుకోవడం, లేదా నగదు ఇచ్చి ఫోన్?పే చేయమని కోరడం వంటి చర్యలు అత్యంత ప్రమాదకరమని పోలీసులు హెచ్చరించారు. అలాగే అపరిచిత వ్యక్తులకు ఏటీఎం కార్డు ఇచ్చి డబ్బులు తీసి ఇవ్వమని చెప్పడం, పిన్ నంబర్ తెలియజేయడం వంటి చర్యల వల్ల ఖాతాలో ఉన్న మొత్తం డబ్బులు మోసగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు.ఇలాంటి ఘటనల్లో ఇప్పటికే



చాలామంది ప్రజలు తెలియక మోసపోయిన సందర్భాలు ఉన్నాయని, ఒకసారి మోసం జరిగితే డబ్బులు తిరిగి పొందడం కష్టమని పోలీసులు తెలిపారు. అందువల్ల ఏటీఎం వద్ద ఎలాంటి సహాయం కావాలన్నా బ్యాంక్ అధికారులను లేదా అధికారిక భద్రతా సిబ్బందిని మాత్రమే సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా అనంతపురం రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ మాట్లాడుతూ, బ్యాంకులు మూసి ఉన్న సమయంలో ఏటీఎం ల వద్ద ఎక్కువ రద్దీ ఉండే అవకాశం ఉందని, దీన్ని అవకాశంగా తీసుకొని మోసగాళ్లు ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు. ఫోన్?పే వేస్తామని చెప్పి నగదు తీసుకునే వ్యక్తుల పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఏటీఎం పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా ప్రవర్తించే వ్యక్తులు ఎవరికైనా కనిపిస్తే వెంటనే 100 లేదా 112 నంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అప్రమత్తతతోనే ఇటువంటి మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చని 2 టౌన్ పోలీసులు స్పష్టం చేశారు.

### కె ఎస్ ఎన్ డిగ్రీ కళాశాలలో హాస్టల్ విద్యార్థులపై ఫీజులు

# భారాలు తగ్గించాలి..

గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు భోజనం సరఫరా టెండర్లు ఆహ్వానించాలి..

కేఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో 9 సంవత్సరాల నుంచి ఒకే కాంట్రాక్టర్ భోజనం సరఫరా..

గర్ల్స్ డిగ్రీ కళాశాలలో హాస్టల్ నిర్వాహణలో పురుషులు ఎందుకు ఉంటున్నారు..

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** కెఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో హాస్టల్ నిర్వహణ కోసం టెండర్లు ఆహ్వానించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేఎస్ఎన్ డిగ్రీ కళాశాల ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ అధ్యక్షులు గిరి మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో ఉన్న మహిళా డిగ్రీ కళాశాల కేఎస్ఎన్ 9 సంవత్సరాల నుంచి ఒకే కాంట్రాక్టర్ హాస్టల్ నిర్వాహణ చేయడంపై విద్యార్థులపై అధిక ఫీజులు భారాలు పడుతున్నాయని, విద్యార్థులపై ఫీజులు బారాలు తగ్గించాలని కోరడం జరిగింది ఒక విద్యార్థి నుంచి ఒక సంవత్సరానికి 25000 వేల రూపాయలు హాస్టల్ నిర్వహణ కోసం కళాశాల ప్రిన్సిపల్ వసూలు చేస్తున్నారు కానీ.. విద్యార్థులు సంవత్సరంలో 8 నెలలు మాత్రమే కళాశాల అనుబంధం ఉన్న హాస్టల్లో ఉంటున్నారు ఒక విద్యార్థికి ఒక నెలకు 3100 వరకు ప్రభుత్వ హాస్టల్లో వసూలు చేయడం అంటే అవినీతికి పునాది వేయడమే అన్నారు. ఒకే కాంట్రాక్టర్ 9 సంవత్సరాలు నుంచి భోజనం సరఫరా చేస్తున్నారంటే



కాంట్రాక్టర్ కు, కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బందికి ఉన్న లావాదేవీలు గురించి అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా డిగ్రీ కళాశాల అనుబంధ హాస్టల్లో పురుషులకు సంబంధించిన కాంట్రాక్టర్లు, సిబ్బంది పని చేయడం ఎంతవరకు సమంజసం, ప్రత్యేకించి ఆ కాంట్రాక్టర్ కు తొమ్మిది సంవత్సరాల నుంచి కళాశాలలో ప్రత్యేక స్థానం కల్పిస్తుంది ఎవరు.. ఇక్కడ జరుగుతున్న అవినీతి అంశాలపై సమగ్రమైన విచారణ చేసి విద్యార్థులపై ఫీజులు బారాలు తగ్గించాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనల ఆధారంగా ప్రతి సంవత్సరం హాస్టల్ నిర్వహణ కు ఓపెన్ టెండర్లకు కళాశాల ప్రిన్సిపాల్ ఆహ్వానించాలి కానీ.. ఇప్పటివరకు ప్రిన్సిపాల్ పత్రికా ప్రకటన గాని సర్కులర్ రూపంలో గానీ టెండర్ కు ఆహ్వానించకపోగా అక్కడ భోజనం సరఫరా చేస్తున్న మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంట్రాక్టర్ కు మద్దతు తెలుపడం విద్యార్థులకు అన్యాయం చేయడమే అవుతుందన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి శివ, నగరు ఉపాధ్యక్షులు వంశి,సాయి, ఓం నాథ్, గణేష్, నిఖిల్, సంతోష్ కుమార్, మనోజ్, నరసింహ, చక్రధర్, సంతోష్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## పరిటాల రవీంద్ర ఆశయాలు కొనసాగిస్తాం

**రాప్తాడు మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర ఆశయాలను కొనసాగిస్తామని మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు. శనివారం ముందుగా స్థానిక తెదేపా పార్టీ కార్యాలయంలో తెదేపా నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ,పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటాపురం వెళ్లి పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద గజమాలతో నివాళులర్పించారు . అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించి వారి అభివృద్ధికి పరిటాల రవీంద్ర ఎంతో కృషి చేశారని అలాంటి మహనీయుని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి అని అన్నారు అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీత తో కలసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు గోపాల్ , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కృష్ణ , తెదేపా నాయకులు గశీగలకుంట రమణ , జూటూరు రామకృష్ణ , పాలచర్ల ముత్యాలు , చీర్ల వెంకటేష్ , గంగాధర , నరేష్ ,డీలర్ గంగాధర ,ఫీల్డ్ అసిస్టెంట్ శివ, అయ్యవారిపల్లి వెంకటరాముడు , నాగభూషణ , కరే మురళి తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.




## రామాయణం పరీక్షలు రాస్తే.. బెదిరింపులా?

### బెదిరింపులు మానుకోవాలని వీహెచ్పీ హితవు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రామాయణంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పలు పాఠశాలల్లో రామాయణ అంశంపై పరీక్షలు నిర్వహిస్తే వామపక్షాల వారు బెదిరింపులకు పాల్పడడం తగదని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరెడ్డిపల్లి రాజేష్ హితవు పలికారు. ఈ మేరకు వారు స్థానిక వీహెచ్పీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. విద్యావికాసం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షల్లో హిందూ విద్యార్థులతో పాటు ముస్లిం, క్రిస్టియన్ విద్యార్థులు కూడా ఎంతో ఆసక్తిగా ముందుకు వచ్చి పరీక్షలు రాశారు. రాయదుర్గం నియోజకవర్గంలో కూడా 1016 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అయితే ఈ పరీక్షలు జరపడాన్ని జీర్ణించుకోలేని వ్యక్తులు పరీక్షలు నిర్వహించిన పాఠశాలల యాజమాన్యాలను బెదిరించి, పరీక్షలకు ఎలా అనుమతి ఇచ్చారని, మీపై పిర్యాదులు చేస్తామని భయపెట్టడం సిగ్గుచేటన్నారు. హిందువుల్లో పుట్టి, హిందుత్వాన్ని వ్యతిరేకించడమే వామపక్ష సిద్ధాంతమా? అని ప్రశ్నించారు. ఈ దేశంలో దశాబ్దాలుగా హిందుత్వాన్ని, హిందువుల సంస్కృతి, సాంప్రదాయాలను వ్యతిరేకిస్తూ వస్తున్న పార్టీల పరిస్థితి ఏమైందో ఒక్కసారి ఆలోచించాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీ రాయదుర్గం శాఖ అధ్యక్షులు మద్దిలేటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తట్టి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీదళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మందలపల్లి బసవరాజు నియామకం





**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం మాల మహానాడు తరపు నుంచి శుభాకాంక్ష దళితుల సమస్యల పైన దళితుల అభివృద్ధి కోసం పాటుపడి చేయవలసిందిగా కోరడమైనది గుడిబండ మండలం మాల మహానాడు అధ్యక్షులు మూర్తి ఎం ఆర్ గురు, తిప్పేస్వామి మందలపల్లి నాగరాజు కరికెర నాగరాజు శంకర్ గల్లు రమేష్ మైదిగానపల్లి శివన్న మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో అట్టహాసంగా అలుమా 2కె 26 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కళాశాల గౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేయాలి.. చైర్మన్ డా. పల్లె కిషోర్**
**క్రమశిక్షణ, నిరంతర కృషితోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు.. కరస్పాండెంట్ డా. పల్లె రఘునాథ రెడ్డి**






**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురంలోని ప్రముఖ విద్యాసంస్థ పీవీకేకే ఇన్?స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం అలుమా 2కె 26 అత్యంత వైభవంగా నిర్వహించారు. వివిధ సంవత్సరాల్లో ఇక్కడ చదువుకుని, ప్రస్తుతం దేశ విదేశాల్లో ఉన్నత హోదాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరూ ఒక్కచోట చేరి తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్, కరస్పాండెంట్ డా. పల్లె రఘునాథ రెడ్డి, మేనేజ్మెంట్ ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, డీన్ డా. సంతోష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ డా. పల్లె కిషోర్ మాట్లాడుతూ.. కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులే నిజమైన బ్రాండ్ అంబాసిడర్లు. మీరు సాధించే విజయాలే ఈ సంస్థకు గర్వకారణం. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకుంటూ, మీరు చదివిన సంస్థ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పాలి. మీ అనుభవాలను ప్రస్తుత విద్యార్థులకు పంచుతూ వారికి మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు. కరస్పాండెంట్ డా. పల్లె రఘునాథ రెడ్డి విద్యార్థులకు సందేశమిస్తూ.. నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే కేవలం డిగ్రీలు ఉంటే సరిపోదు, నిరంతర అభ్యాసం, క్రమశిక్షణ అత్యంత అవసరం.పీవీకేకే సంస్థ ఎప్పుడూ నాణ్యమైన విద్యకు, నైతిక విలువలకు పెద్దపీట వేస్తుంది. ఇక్కడి నుండి వెళ్ళిన విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా ఎదగడం చూడటం మాకు ఎంతో సంతోషాన్నిస్తుంది. జీవితంలో ఎంతటి ఉన్నత స్థానానికి ఎదిగినా మూలాలను మర్చిపోకూడదని సూచించారు. అనంతరం మేనేజ్మెంట్ ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, పూర్వ విద్యార్థుల నెట్?వర్క్ బలోపేతం చేయడం ద్వారా ప్రస్తుత విద్యార్థులకు ప్లేస్?మెంట్స్ మరియు ఇండస్ట్రీ ఎక్స్?పోజర్?లో ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, డీన్ డా. సంతోష్ రెడ్డి కళాశాల సాధిస్తున్న పురోగతిని వివరించారు. ఈ సమ్మేళనానికి భారీ సంఖ్యలో హాజరైన పూర్వ విద్యార్థులు తమ స్నేహితులు, అధ్యాపకులతో కలిసి సరదాగా గడిపారు. తమ విజయ ప్రస్థానంలో పీవీకేకే ఐటీ పోషించిన పాత్రను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్?ఓడీలు, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.







## వైయస్సార్ సిపి జిల్లా యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్ గా తిమ్మారెడ్డి నియామకం



**మడకశిర, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్ గా తిమ్మారెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా శనివారం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్పను వైస్ ప్రెసిడెంట్ తిమ్మారెడ్డి నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సమన్వయకర్త ఈరల కప్పకు నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్ తిమ్మారెడ్డి మాట్లాడుతూ, తనకు జిల్లా వైఎస్సార్సీపి యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించిన వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డికి, సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ కు అదేవిధంగా సమన్వయకర్త ఈరలక్కప్పకు, తనకు సహకరించిన నాయకులకు, వైయస్సార్సీపీ కుటుంబ సభ్యులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, వైస్సార్సీపీ రాష్ట్ర పంచాయతీ సెక్రటరీ నాగభూషణ్ రెడ్డి, బాల రెడ్డి, నరేష్ రెడ్డి, చందకచర్ల పంచాయతీ అధ్యక్షులు హరిప్రసాద్, సీనియర్ నాయకులు నారాయణస్వామి, మల్లేషప్ప, దివాకర్, నారాయణస్వామి, తిమ్మరాయప్ప, గిరీష్, శశిధర్, దాసన్న, శ్రీనివాసులు, రమేష్, హరిష్,హరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ బాలయోగి మహరాజ్ 91వ జయంతి మహోత్సవం

### దేవసేన శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం శారదా నగర్ శ్రీ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం లో శివ బాలయోగి మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాఘ మాసం స్కంద షష్టి సందర్భంగా పురస్కరించుకొని ఉదయం 5 గంటల నుంచి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్లకు భక్తుల స్వహస్తములతో పంచామృత అభిషేకము, పుష్పార్చన సుగంధద్రవములతో జలాభిషేకం కార్యక్రమం నిర్వహిం.చారు. ఉదయం 5 గంటల నుండి సుప్రభాత సేవ 8.00 గంటల నుండి పూజ్య శ్రీ స్వామిజీ వారికి సామూహిక పంచామృత అభిషేకము, వివిధ రకాల పుష్పములతో పుష్పార్చన, సుగంధ ద్రవ్యములతో జలాభిషేకము(భక్తుల స్వహస్తములతో) స్వామి వారి వెండి పాదుకలు మేళ తాళాలతో ఊరేగింపు, పల్లకి సేవ, ఊంజల సేవ నిర్వహించారు.ం 12.30 గంటలకు మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం (అన్న ప్రసాదం). ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్ వైస్ ప్రెసిడెంట్ దేవరాజు కార్యదర్శి మల్లికార్జున , ట్రెజరర్ ప్రసాద్ లక్ష్మీనారాయణ ,విశ్వనాథం శెట్టి చెన్నకేశవులు జుటూరు గోపాలకృష్ణ , జూటూరు మహేష్ బాబు, భాను పాల్గొన్నారు



## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల రక్తదాన స్ఫూర్తి

**హిందూపురం మేజర్ న్యూస్:** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం-2026 సందర్భంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి ఏపీఎస్ఆర్టీసీ హాస్పిటల్?లో రక్తదాన శిబిరం నిర్వహించారు. గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్, హిందూపురం డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ, హిందూపురం డిపోలోని 19 మంది ఉద్యోగులు రక్తదానం చేసి స్ఫూర్తి పూర్వకంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్, హిందూపురం డాక్టర్ అపర్ణ, మెడికల్ ఆఫీసర్, ఏపీఎస్ఆర్టీసీ హిందూపురం పీ. శ్రీకాంత్, డిపో మేనేజర్, హిందూపురం సమాజసేవకుడు కల్లూరు మొహమ్మద్ ఉమర్ ఫరూక్ ఖాన్, , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బీటీపీ పనులకు మళ్లీ గ్రీన్ సిగ్నల్ 501 టెంకాయలు కొట్టిన ఎమ్మెల్యే అభిమాని

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:-** వెనకబడిన మన ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం, ఈ ప్రాంత జీవనాడి భైరవాణితిప్ప ప్రాజెక్టు పనులు తిరిగి ప్రారంభమై పనులు జరిగితే ఆ పరమశివుడికి 501 కొబ్బరికాయలు కొడతానని దురదకుంట గ్రామానికి చెందిన తిమ్మానాయుడు మొక్కుకున్నారు.శనివారం బీటీపీ కాలువ పనులు శరవేగంగా ముందుకు సాగుతుండటంతో అనంతపురం పట్టణంలోని ఒకటో రోడ్డులో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ హాజరు కాగా స్వామి వారికి 501 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకుని స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు..

## హిందూపురం డిపోలో డ్రైవర్స్ డే సందర్భంగా ర్యాలీ

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** డ్రైవర్స్ డే సందర్భంగా హిందూపురం డిపో మేనేజర్ పి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆర్?టీసీ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. డిపో గ్యారేజ్ మెయిన్ గేట్ నుంచి ఫ్లెక్సీ బ్యానర్లు, ప్లకార్డులతో ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు,ఎన్?టీఆర్ సర్కిల్ మీదుగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ మీదుగా ర్యాలీ బస్టాండ్?కు చేరుకుంది. “ఏపీఎస్?ఆర్?టీసీ జిందాబాద్, డ్రైవర్ సేవలు వృద్ధి చెందాలి” అని స్లోగన్ లతో బస్టాండ్?లో ర్యాలీ ముగిసింది.




## 26న సంత్ సేవాలాల్ మహారాజ్ శాంతి సద్భావన ర్యాలీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 26న అనంతపురం జిల్లా కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ శాంతి సద్భావన ర్యాలీను నిర్వహిస్తున్నట్లు జిపిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గర్మా మల్లికార్జున నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఫిబ్రవరి 13,14,15,వ తేదీలలో జరిగే సేవాఘడ్ ఉత్సవాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఆ రోజున రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆయన కోరారు. సద్భావన ర్యాలీకి జిల్లాలో ఉన్న బంజారా గిరిజన వర్గాలు, మేధావులు ఉద్యోగస్తులు విద్యార్థులతో పాటు మహిళలు ప్రతి ఒక్కరు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. బంజారాల ఐక్యతతో పాటు, సంఘటితం కావాలని, సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ, ఆలోచనతో పాటు ప్రతి ఒక్కరు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



# ఫిబ్రవరి 10లోగా కమిటీలన్నీ పూర్తి చేయండి

-- వైఎస్?ఆర్?సీపీ బలోపేతమే లక్ష్యంగా నియామకాలు

-- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

-- క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, పరిశీలకులు, సచివాలయాల ఇన్‌చార్జ్‌లకు అనంత సూచన

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్? పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ, అనుబంధ విభాగాల కమిటీలను ఫిబ్రవరి 10వ లోగా పూర్తి చేయాలని వైసీపీ అనంతపురం అర్బన్? నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో శనివారం వైఎస్?ఆర్? కాంగ్రెస్? పార్టీ అనంతపురం అర్బన్? అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నూతనంగా నియమించిన క్లస్టర్? ఇన్?చార్జ్?లు, పరిశీలకులు, సచివాలయాల ఇన్?చార్జ్?లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అనంత వెంకటరామిరెడ్డి దిశానిర్దేశం చేశారు. అనంతపురం అర్బన్? నియోజకవర్గంలోని 85 సచివాలయాలకు గాను సచివాలయాల వారీగా వైఎస్?ఆర్? కాంగ్రెస్? పార్టీకి సంబంధించి పార్టీ కమిటీలతో పాటు అనుబంధ విభాగాలైన యువజన, విద్యార్థి, మహిళ, మైనార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ట్రేడ్? యూనియన్, సోషల్? మీడియా కమిటీలను గడువులోగా నియమించాలని తెలియజేశారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసేవాళ్లను గుర్తించి కమిటీల్లోకి తీసుకోవాలని సూచించారు. వైఎస్?ఆర్? కాంగ్రెస్? పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తించి అందరి సమన్వయం, భాగస్వామ్యంతో ముందుకెళ్లాలన్నారు. వైఎస్? జగన్?మోహన్?రెడ్డి సీఎంగా



ఉన్న సమయంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందజేశామని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రచార ఆర్భాటానికి మాత్రమే పరిమితం అవుతోందన్నారు. 19 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేశారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇందుకోసం సోషల్? మీడియాను ఓ ఆయుధంగా చేసుకోవాలని సూచించారు. అధికార పార్టీ అక్రమాలు, దౌర్జన్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలన్నారు. ఎవరూ వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా సబ్జెక్ట్? పరంగా అధికార పార్టీ నేతలకు కౌంటర్? ఇవ్వాలని స్పష్టం చేశారు. వైఎస్?ఆర్?సీపీ హయాంలో మనం చేసిన అభివృద్ధితో పాటు అందించిన సంక్షేమాన్ని మరోసారి ప్రజలకు గుర్తు చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్?ఆర్?సీపీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం పార్టీతో పాటు అనుబంధ విభాగాల కమిటీలు కీలకమని తెలియజేశారు. ఆదివారం నుంచే ఆయా సచివాలయాల పరిధిలో కమిటీల ఏర్పాటు కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి మరోసారి వైఎస్? జగన్?మోహన్?రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు.

## అట్ హోమ్ కార్యక్రమానికి సురేష్ కుమార్‌కు ఆహ్వానం



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గవర్నర్ ప్రముఖులకు ఇచ్చు తేనేటి విందుకు పుట్టపర్తికి చెందిన రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ ఎంపికయ్యారు. శుక్రవారం ఈమేరకు ఆయనకు ఆహ్వాన పత్రం అందింది. ప్రతిఏడు రాష్ట్ర రాజధాని విజయవాడలో లోక్ భవన్ నందు ప్రముఖులకు తేనేటి విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఈ గణతంత్ర దినోత్సవలకు తనకు గవర్నర్ భవనం నుండి అట్ హోమ్ కార్యక్రమానికి ఆహ్వానం రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాల ద్వారా మాలాంటి యువకులకు నూతన ఉత్సాహం వస్తుందన్నారు. అందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా నుండి తనకు ఈఅరుదైన అవకాశం రావడానికి కారణమైన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు.

## ఓటు ప్రతి పౌరుడి హక్కు

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలని ఓటు హక్కును వినియోగించుకోవాలని అది ప్రతి పౌరుని బాధ్యత అని తాసిల్దార్ ఉషారాణి పేర్కొన్నారు.

మండల కేంద్రమైన పెద్దవడుగూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ఉపాధ్యాయులతోనూ ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగం వల్ల మనం సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకొని ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించే అవకాశం ఉంటుందని అలాగే ఓటు హక్కును ఎలా పొందాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ బాబు మరియు సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## స్వచ్ఛ మడకశిరకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.

-మున్సిపల్ చైర్మన్ నరసింహా రాజా,
మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్.



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న కొత్త కూరగాయల మార్కెట్ వద్ద స్వచ్ఛతాహి సేవ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ నరసింహారాజ, మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ హాజరై సంత మార్కెట్ ను స్వయంగా వారు చీపురు, పారేను పట్టి శుభ్రపరిచారు. అనంతరం ఈ సందర్భంగా చైర్మన్ నరసింహ రాజు మాట్లాడుతూ,పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు పట్టణ పరిశుభ్రతకు పాటుపడాలని స్వచ్ఛ మడకశిర కు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ మాట్లాడుతు, ప్రతి ఒక్కరు పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి వీధులలో చెత్త వేయకుండా మున్సిపల్ వాహనంలో మాత్రమే చెత్తను వేసి మడకశిర పరిశుభ్రతకు పట్టణ ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, మెప్మా సిబ్బంది ఆర్పీలు, మెప్మా సిఓ నాగేశ్వరి, సానిటరీ సెక్రెటరీస్ అక్కులన్న ,రవి యాదవ్, రవి కుమార్, మేరి సియోన్ కుమారి, నరేష్ బాబు, మేస్త్రి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత ప్రాణ రక్షణ



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్** పరిసరాల శుభ్రత ప్రాణ రక్షణగా గుర్తించి పారిశుద్ధ్య కార్మికులు పనిచేయాలని ఎంపీడీవో బారెన్ సాహెబ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన పెద్దవడుగూరు పంచాయతీ కార్యాలయంలో శనివారం ఎస్ ఏ ఎస్ ఏ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు గుర్తులు మరియు పిపిఎఫ్. కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పరిశుభ్రతపై ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని ఇందులో భాగంగా చెత్తను మురుగు నీటి కాలువలలో వేయకుండా ప్రజలకు సూచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఈ ఓ ఆర్ డి శ్రీదేవి గ్రామ సర్పంచ్ వరలక్ష్మి పంచాయతీ కార్యదర్శి పుష్పావతి బిల్ కలెక్టర్ జయరాముడు మరియు కార్మికులు పాల్గొన్నారు.



## ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం..

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షి లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు, స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం ద్వారా ప్రజలకు పరిసరాలను ఎలా ఉంచుకోవాలనే దానిపై కూడా అవగాహన కల్పిస్తున్నారు, ప్రతిరోజు ఉదయం చెత్త బండ్లు గ్రామాల్లోని వారి ఇండ్ల వద్దకు వెళుతుంటాయని చెత్త ఎక్కడపడితే అక్కడ పారేయకుండా డస్ట్ బిన్లలో వేసుకొని చెత్త బండ్లు వారి ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు , ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

### జన నాయకుడు కర్పూరి ఠాకూర్

## పోరాటాలు ఆదర్శం

– జిల్లా బిజెపి, ఓబీసీ మోర్చా నాయకులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారతరత్న, బీహార్ మాజీ ముఖ్యమంత్రి, జననాయకుడు కర్పూరి ఠాకూర్ చేసిన పోరాటాలు.. ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని బిజెపి, ఓబీసీ మోర్చా నాయకులు పేర్కొన్నారు. బిజెపి అధ్యక్షులు కొనగొండ్ల రాజేష్ ఆదేశాలు,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు యల్ నాగేంద్ర పిలుపు మేరకు కర్పూరి ఠాకూర్ జయంతిని శనివారం నగరంలోని టవర్ క్లాక్ వద్ద బిజెపి, ఓ బి సి మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కర్పూరి ఠాకూర్ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కర్పూరి ఠాకూర్ బీహార్ రాష్ట్రంలోని వ్యవసాయ కుటుంబంలో జన్మించి నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు, విద్యాభ్యాసం, మద్యపానం వల్ల వచ్చే అనర్థాలు ప్రజల్లో చైతన్యం కలిగించారని, విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్ 26% వచ్చే విధంగా పోరాడిన మహోన్నత వ్యక్తి కొనియాడారు. ఆయనకు జననాయక్ గా పొందారని



కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అశోక్ చక్రవర్తి ,జిల్లా ఉపాధ్యక్షులు పామిశెట్టి నాగరాజు , ట్రెజరీ అయ్యన్నపాత్రులు , జిల్లా కార్యవర్గ సభ్యులు రవి , జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి బి శివప్రసాద్ , ఉపాధ్యక్షులు మల్లికార్జున , జిల్లా కార్యదర్శి గణేష్ , సోషల్ మీడియా కో కన్వీనర్ ప్రవీణ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు వీనస్ , సీనియర్ నాయకులు నాగరాజు , కాటమయ్య , లక్ష్మీనారాయణ ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త

## ఈరలక్కప్పకు ఘన సన్మానం

– రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి.

**మడకశిర, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నీలకంఠాపురం తిప్పేస్వామిని రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా పార్టీ అధిష్ఠానం నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్పను ఆయన నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నాయకులు సమన్వయకర్త ఈరలకప్పకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి తిప్పే స్వామి మాట్లాడుతూ, గత 12 సంవత్సరాల నుంచి వైఎస్ఆర్సిపి పార్టీ కోసం కష్టపడి పని చేసినందుకు ఒక సామాన్య నిరుపేద బిడ్డకు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా అవకాశం కల్పించిన శ్రీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డికి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి శ్రీమతి ఉషాశ్రీ చరణ్ కు అదేవిధంగా సమన్వయకర్త ఈలక్కప్పకు,తనకు సహకరించిన నాయకులందరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



### నూతన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను

## సన్మానించిన బీజేపీ నాయకులు

**హిందూపురం మేజర్ న్యూస్:-** హిందూపురం కోర్టు నూతన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రముఖ న్యాయవాది ఏ. గోపాలకృష్ణ ను భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు బీజేపీ లేపాక్షి మండల కన్వీనర్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో, పార్టీ నాయకులు గోపాలకృష్ణ కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి గోపాలకృష్ణ ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, న్యాయవాద వృత్తిలో గోపాలకృష్ణ కు ఉన్న అపార అనుభవం న్యాయస్థానంలో బాధితులకు న్యాయం చేకూర్చడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తరపున వాదనలు వినిపిస్తూ, ధర్మం వైపు నిలబడి న్యాయ వ్యవస్థ గౌరవాన్ని మరింత పెంచాలని వారు కోరారు.సన్మాన కార్యక్రమంలో అదనపు పీపీ గోపాలకృష్ణ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని తెలిపారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిజెపి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రత్నకుమార్, జగదీష్, బిజెపి యువ నాయకులు అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### చిన్న కదరయ్య స్వామి ఆలయ పరిసరాలను

## పరిశుభ్రంగా ఉంచుకోండి

**రాప్తాడు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మరూరు గ్రామంలో వెలసిన చిన్న కదరయ్య స్వామి ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల కన్వీనర్ పంపుకొండప్ప సహకార సంఘం అధ్యక్షుడు గోపాల్ ఆలయ కమిటీ సభ్యులకు గ్రామస్తులకు సూచించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తుందని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుకొనే అవకాశం మన నుంచి మొదలవ్వాలని గ్రామస్తులకు సూచించారు . అదేవిధంగా ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రతి శనివారం ఆలయానికి వేలాది మంది భక్తులు తరలి వస్తారని భక్తులు చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తకుండీలను ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులకు తెలిపారు ఆలయ పరిసరాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా గ్రామస్తులే బాధ్యతగా ఉండాలని అన్నారు ఆలయ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో చీర్ల వెంకటేష్ ,ఎస్సీ సెల్ నాయకులు నారాయణస్వామి , నరేష్ , మాజీ డీలర్ సూరి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### హిందూపురం ఏపీపీ నియామకంపై

## అనంత గోపాలకృష్ణకు అభినందనలు

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** హిందూపురం ఏపీపీగా నియామకం కావడంతో అనంత గోపాలకృష్ణకు ముదిరెడ్డిపల్లి వీవర్స్ సంఘం తరపున అభినందనలు తెలిపారు. స్థానిక వీవర్స్ సంఘ సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నియామకం హిందూపురం ప్రాంత ప్రగతికి మేలుపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



### పురం ప్రజల సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ ను

## సద్వినియోగం చేసుకోండి

పురపాలక సంఘం కమిషనర్ మల్లికార్జున..

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:-** హిందూపురం పురపాలక సంఘము పరిధిలో నివసిస్తున్న పుర ప్రజల సౌకర్యార్థం, నగర సేవలకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేకంగా టోల్ ఫ్రీ ఫిర్యాదు నమోదు వ్యవస్థను ఏర్పాటు చేయడమైనదని కమిషనర్ మల్లికార్జున శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ టోల్ ఫ్రీ నంబర్ ద్వారా పుర ప్రజలు స్ట్రీట్ లైటింగ్ సంబంధిత సమస్యలు,డ్రైనేజీ క్లీనింగ్ మరియు పారిశుధ్య సమస్యలు, త్రాగునీటి సరఫరాలో అంతరాయాలు,చెత్త సేకరణ మరియు పారిశుధ్య నిర్వహణ,ఇతర పురపాలక సంఘ సేవలకు సంబంధించిన ఫిర్యాదులను నేరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.పుర ప్రజలు పై పేర్కొన్న సేవలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే, పురపాలక సంఘ కార్యాలయాలకు నేరుగా రావలసిన అవసరం లేకుండా పురపాలక సంఘము



ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1800 425 2633 కు కాల్ చేసి తమ ఫిర్యాదులను కార్యాలయ పని దినములలో ఉ.10 గం.ల నుండి సా.5 గం.ల వరకు నమోదు చేసుకోవచ్చును. ఈ ఫిర్యాదులు సంబంధిత విభాగాలకు తక్షణమే పంపించబడతాయని మరియు నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం చేయబడేలా చర్యలు తీసుకొనబడునని వెల్లడించారు. హిందూపురం పుర ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని విస్తృతంగా వినియోగించుకొని, తమ సమస్యలు పరిష్కరించుకొని నగరాభివృద్ధికి మరియు మెరుగైన పౌరసేవల నిర్వహణకు సహకరించవలసిందిగా కమిషనర్ కోరారు.



### పానకాల లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న దేగల కృష్ణమూర్తి

**శింగనమల,మేజర్ న్యూస్ :** రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేగల కృష్ణమూర్తి తన పుట్టినరోజు సందర్భంగా మంగళగిరిలోని శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు చేసి ఆయనను ఆశీర్వదించడం జరిగింది.

### బాలికల సంరక్షణకు ప్రతి ఒక్కరు
# బాధ్యతగా వ్యవహరించాలి



తలుపు, మేజర్ న్యూస్: జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని శని వారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయం నందు విద్యార్థులకు, అవగాహన కల్పించారు. ముందుగా సూపర్వైజర్ జయశ్రీ బాలికలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ వైద్యులు అష్ఫాక్ , కేజీబీవీ ఎస్ ఓ మోహనమ్మ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాలికల హక్కుల విద్య, ఆరోగ్యం ఆడపిల్లల ప్రాము ఖ్యత గురించి వివరించారు. సమాజంలో సమాన భాగస్వాములుగా చేయడంతో పాటు బాలిక సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామ్మోహన్ అంగన్వాడీ టీచర్లు, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్ హెచ్ఎంలను సర్దుబాటు చేయండి



కదిరి టౌన్, మేజర్ న్యూస్: స్కూల్ అసిస్టెంట్ నుండి పిఎస్ హెచ్ఎం లుగా బదిలీ అయిన ఉపాధ్యాయులను విల్లింగ్ ఆధారంగా స్కూల్ అసిస్టెంట్ ల ఖాళీలలోనికి సర్దు బాటు చేసిన తర్వాతే పదోన్నతులు ఇవ్వాలని మోడల్ ప్రైమరీ స్కూల్ తనకల్లు పీఎస్ హెచ్ఎం శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు పి.మహబూబ్ షరీఫ్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బందారు సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు సాయి రామ్ నాయక్, రవీంద్ర నాయక్, అనితారెడ్డి, గంగయ్య, డిమాండ్ చేశారు. తద్వారా ఏర్పడే పి ఎస్ హెచ్ ఎం ఖాళీలను ఎస్జీటీల పదోన్నతులచే భర్తీ చేయాలని కోరారు. రానున్న బదిలీలలో సున్నా సర్వీస్ నిబంధనతో పిఎస్ హెచ్ఎంలను విల్లింగ్ ఆధారంగా స్కూల్ అసిస్టెంట్ గా తిరిగి పంపాలని కోరారు. ఇది నిర్వహించకుండా పదోన్నతులు ఇస్తే స్కూల్ అసిస్టెంట్లు చాలా నష్టపోతారని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ జరిపిన తాజా చర్చల్లో పిఎస్ హెచ్ఎంల జాబ్ ఛార్ట్ సమస్యలపై ప్రస్తావన రాకపోవడం సవతి తల్లి ప్రేమ గా అభివర్ణించాల్సిన పరిస్థితి వస్తున్నదని తెలిపారు. పిఎస్ హెచ్ఎంల అనేక సమస్యలను చర్చించుటకు పిఎస్ హెచ్ఎం ఫోరంను రాష్ట్ర విద్యాశాఖ చర్చలకు ఆహ్వానించాలని కోరారు. లేక పోతే నిరసనగళం మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఇప్పటికే సమస్యలు ముఖ్యమంత్రి కార్యా లయానికి, విద్యాశాఖ కమిషనర్ కు తెలిసినప్పటికీ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కాకపోవడం శోచనీయమని తెలిపారు.

### ఉద్యోగుల సమస్యల పరిష్కారమే
# అసోషియేషన్ ధ్యేయం




కదిరి, మేజర్ న్యూస్: ఏపిఎస్ ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ధ్యేయం అని రాష్ట్ర ఉపాధ్యక్షుడుఎన్.వి.రమణ తెలిపారు. శనివారం కదిరి డిపో నందు యూనియన్ ఆఫీస్ లో జరిగిన సర్వసభ్య సమావేశం నకు హాజరై అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్ర నాయకులు చేసిన కృషి ఫలితమే.. మెడికల్ అన్ ఫిట్ ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు, మహిళల పిల్లలకు వయస్సు తో నిమిత్తం లేకుండా చైల్డ్ కేర్ లీవులు తదితర జి.వో లు వచ్చి ఉన్నాయని తెలిపారు. కదిరి డిపో నందు బస్సుల కండిషన్ బాగలేదని, హిందూపురం, మదనపల్లి సర్వీసుల టైమింగ్ మార్చాలని, హైదరాబాద్ బస్సుల కండిషన్ మెరుగు పరచాలని పలువురు ఉద్యోగులు కోరారు. ఈ సందర్భంగా రీజియన్ లోని సమస్యల పరిష్కారం =నకై కృషి చేయుదు మని శ్రీ సత్యసాయి జిల్లా రీజియన్ అధ్య క్షులు శ్రీరాం నాయక్, సెక్రటరీ షబ్బీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ నాయకులు ముత్యాలప్ప, రాజ రెడ్డి, జోనల్ నాయకులు సురేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరి మోహన్, డిపో నాయకులు బైరిశెట్టి, రామకృష్ణ, లక్ష్మీ నారాయణ, గంగన్న, జీవ్లానాయక్, ప్రభాకర్ రెడ్డి, అలాంఖాన్,అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు తరలి రావాలి

గోపాల్ నాయక్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : అతి పురాతనమైన అత్యంత విశిష్టమైన సంస్కృతి సాంప్రదా యాలు కలిగిన బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి వేడుకలకు గిరిజనులు పెద్ద ఎత్తున తరలిరావా లని ఆల్ ఇండియా బంజారా సేవా సమితి జాయింట్ సెక్రెటరీ గోపాల్ నాయక్ కోరా రు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు సంబంధం చిన గోడపత్రికలను శనివారం ఏఐబి ఎస్ ఎస్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆధ్యాత్మిక పవిత్ర ప్రదేశమైనా సేవా గాడ్ లో ఫిబ్రవరి 13,14,15వ తేదీలలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. బంజారాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బంజారాల తరలివచ్చి స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా జనవరి 26న రాష్ట్రవ్యాప్తంగా నాంది తొలి పూజ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కేంద్రమైన అనంతపురంలో టవర్ క్లాక్ నుండి సప్తగిరి మీదుగా విద్యుత్ నగర్, ఆదర్శ నగర్, నాయక్ నగర్ మీదుగా రథయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఈ కార్యక్రమానికి శ్రీ సంత్ సేవాలాల్ ట్రస్టు సభ్యులు, ఆల్ ఇండియా బంజారా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు జనరల్ సెక్రెటరీ వై. రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి జిల్లా వ్యాప్తంగా గల బంజారా లు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు రామాంజి నాయక్, కోశాధికారి రాము నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామచంద్రనాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అంజి నాయక్, సభ్యులు ప్రసాద్ నాయక్, వెంకటేష్ నాయక్, బాబు నాయక్, ఆనంద్ నాయక్, యువజన సంఘం అధ్యక్షులు ముని నాయక్, దేవేంద్ర నాయక్ అంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయండి.. వైస్సార్సీపీ నాయకులు



తలుపుల, మేజర్ న్యూస్: మండలంలో గ్రామస్థాయి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఏడుకొండలు ఫంక్షన్ హాల్ నందు మండల కన్వీనర్ డీకే బాబు ఆధ్వర్యంలో శనివారం పార్టీ విస్తృత స్థాయి సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త బియస్ మక్బూల్ ,మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, రాష్ట్ర ఆక్టివిటీ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ప్రతి గ్రామంలో కమిటీలు వేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, వచ్చే స్థానిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్తా చూపాలని దీని కోసం ప్రతి ఒక్కరు పార్టీ కోసం పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఫీ నాయక్, ఆవులు వివేకానంద రెడ్డి, శివారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### ఓటరునమోదుతో
# ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం .

సామాజిక సేవ అవార్డు
గ్రహీత చల్లా పిలుపు



కుందుర్పి(మేజర్ న్యూస్) 18 సంవత్సరాలు వయసు నిండిన యువతీ యువ కులందరూ ఓటరుగా నమోదుచేసుకుని ఓటు హక్కును ద్వారా ప్రజా స్వామ్యాన్ని కాపాడుదామని రాష్ట్ర ఉత్తమసామాజిక,సేవా అవార్డు గ్రహీత చల్లాకిషోర్ చౌదరి. పేర్కొన్నారు.జనవరి 25న ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించుకొందాం అనే కార్యక్రమం కుందుర్పిలో శనివారం వినియోగదారుల సంఘ గౌరవఅధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి అధ్యక్షతన జరిగింది,ఈకార్యక్రమానికి రిటైర్డ్ ప్రిన్సిపల్ మల్లికార్జున్ తో కలిసి ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 25న కేంద్ర ఎన్నికలసంఘం ఆధ్వ ర్యంలో జాతీయఓటర్లు దినోత్సవంను నిర్వహించడం జరుగుతోంది. ప్రతికళాశాలలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులుగా నమోదు చేసుకోవాలని దాని ద్వారా మంచి ప్రజాస్వామ్యాని నిర్మించుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో కరణం మల్లి కార్జున బాబు, ఓబుళరాజు, జాతీయఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత కిరణ్ చౌదరి,స్ఫూర్తి నాపనర సింహులు, రోజ్లీరాజేష్, మహిళాసంఘ అధ్యక్షురాలు సెలినచౌదరి,బిఎస్ఎన్ఎల్ నారాయణ,వెటర్నరీమల్లి, మెడికల్ సోమశేఖర్,బాబా, దొనతిమ్మ తథితరులులు పాల్గొన్నారు

## పరిటాల రవీంద్ర వర్ధంతికి తరలిన టిడిపి నాయకులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: శనివారం రామగిరి మండలం వెంకటాపురం లో నిర్వహించిన స్వర్గీయ పరిటాల రవీంద్ర వర్ధంతి కార్యక్రమానికి మండల వ్యాప్తంగా గల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. స్వర్గీయ పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా మండల వ్యాప్తంగా గల గ్రామాలలో ఉదయం పరిటాల రవీంద్ర చిత్రపటాల ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడి అనంతరం వందలాది వాహనాలలో వెంక టాపురం తరలివెళ్లి రవీంద్రా ఘాట్ లో ఆయన సమాధి వద్ద నివాళులు అర్పించారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం తహశిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తన సిబ్బంది, ఐటి కళాశాల విద్యార్థుల తో కలిసి ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నిండిన యువతీ,యువకులు నూతన ఓటర్లు నమోదు చేసుకోవాలని కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, అయితే కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా కార్యకర్తకు నివాళి అర్పించిన ధర్మతేజ



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:- మండల పరిధిలోని కామక్కపల్లి గ్రామానికి చెందిన గాలి అచ్చమ్మ అనారోగ్యంతో స్వర్గస్థులయ్యారు..విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో గ్రామానికి వెళ్లి ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ స్థానిక టీడీపీ నాయకులు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మానసిక ధైర్యం కల్పించి తెలుగుదేశం పార్టీ తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# అంతర జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రధానం



నల్లమాడ ,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పుర ప్రముఖులు చిత్రలేఖనం, రంగవల్లులు పోటీలు శనివారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో తాహసిల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి బిఎల్వోలు నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థి నిలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నే ఓటర్ ప్రాముఖ్యత గురించి తదితర అంశాలపై ఎస్ ఏ రైటింగ్, రంగవల్లి పోటీలను నిర్వహించారు. వీటిని పరిశీలించిన అధికారులు మొదటి, రెండవ మూడవ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బి ఎల్ వో లు, ఆర్ఐ తరుణ్, కేజీబీవీ ప్రిన్సిపాల్ లక్ష్మి, శిరీష, ప్రజ్ఞ, బాబు, లోకేష్, రెవెన్యూ కార్యాల సిబ్బంది, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయునిలు ఉన్నారు.

## ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం యందు శనివారం ఉదయం నుంచి ఆలయ శుద్ధి, అలంకరణ, అభిషేకాలు, అర్చనలు, ఆకు పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దూప,దీప నైవేద్యం సమర్పించి భక్తాదు లకు స్వామి వారి దర్శన బాగ్యం కలి పించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయప్రాంగణంలో శ్రీ రామ నామస్మరణ తో కిక్కిరిసాయి.మండలకేంద్రంలోని గీతా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు ఓటర్లు దినోత్సవం సందర్భంగా గుడిబండ తలసిల్దార్ కార్యాలయం నందు ప్రతిజ్ఞ



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం తహసిల్దార్ కార్యాలయంలో నేడు ఓటర్లు దినోత్సవ సందర్భంగా నేడు ఓటరు దినోత్సవం కార్యక్రమాన్ని గురించి శ్రీధర్ మాట్లాడుతూ ఈ సమావేశంలో ఓటర్ దినోత్సవ సందర్భంగా భారతీయ ప్రతి పౌరుడుకీ ఓటు హక్కు -తమ హక్కు ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ ఓటు హక్కును ధైర్యంగా అప్రమత్తంగా సురక్షితంగా ఓటును ప్రతి ఒక్కరికి ఓటరును తెలియజేస్తూ సద్వినియోగం ప్రతిజ్ఞ చేపట్టారు ఓటర్ దినోత్సవ సందర్భంగా వీఆర్వో లకు సచివాలయం సిబ్బందికి ఓటర్ టీ షర్టులు క్యాప్ లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో గుడిబండ తహసిల్దార్ శ్రీధర్ డిప్యూటీ తహసిల్దార్ రామ్ గోపాల్ రెడ్డి వీఆర్వోలు సచివాలయం అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కుటుంబాల సర్వే

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని ఎలుగూటివారిపల్లి గ్రామం నందు శనివారం ఎంపీడీఓ రామకృష్ణ ఆధ్వర్యంలో యూనిఫైడ్ కుటుంబాల సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు సర్వేలో భాగంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీవో పద్మనాభరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తిప్పారెడ్డి పాల్గొన్నారు.







## దగ్గుపాటిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్జీవో అసోసియేషన్ నాయకులు



అనంతపురం మేజర్ న్యూస్: అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని శనివారం ఆర్టిటి అతిథి గృహంలో ఎన్జీవో అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కూడా కొత్తగా ఎన్నిక కాబడిన జిల్లా అధ్యక్షుడు జక్కల మాధవగారిని జిల్లా కార్యదర్శి అవుకు రవికుమార్ ని సన్మానించారు. కార్యక్రమం లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఉద్యోగులు, ఫ్రెండ్లీ ప్రభుత్వంగా కలసి పని చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో అసోసియేట్ ప్రెసిడెంట్ డి . చంద్ర మోహన్, ఉపాధ్యక్షులు డి. శ్రీధర్ బాబు , ఉపాధ్యక్షులు బి. అనంతయ్య , ఉపాధ్యక్షులు కె. వెంకటరమణ , కార్యనిర్వాహక కార్యదర్శి కోశాధికారి ఎ. ప్రవీణ్ కుమార్ , సంయుక్త కార్యదర్శులు, కె. వెంకటరాముడు , ఎం. వంశీ బాబు, ఎ. పద్మావతి సిటీ అధ్యక్షులు మనోహర్ రెడ్డి, సిటీ యూనిట్ వైస్ ప్రెసిడెంట్ రొల్ల ప్రసాద్ వారి కార్యవర్గ సభ్యులు , క్లాస్ ఫోర్త్ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు, డ్రైవర్స్ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## చంద్రశేఖర్ రెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : ఆలమూరు చంద్రశేఖర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెంది, పార్టీకి తీరనిలోటని మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. రూరల్ పరిధిలోని బోరంపల్లి గ్రామంలో చంద్రశేఖర్ రెడ్డి భౌతిక కాయానికి మాజీ ఎంపీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ చంద్రశేఖర్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం, నన్ను కలిసివేసిందని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేసిన చంద్రశేఖర్ రెడ్డి మరణం పార్టీకి తీరనిలోటని మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, నేను అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పోయే తిప్పేస్వామి, గోళ్ళ సూరి, మండల కన్వీనర్లు, ఎంపీటీసీలు జడ్పిటీసిలు పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కే పూలకుంట గ్రామం మౌలానాబి కి చెందిన గృహం అగ్ని ప్రమాదంలో కాలిపోయి ఆస్తి నష్టం చేకూరింది. శనివారం తాసిల్దార్ రవి నాయక్ ఆధ్వర్యంలో బాధితురాలికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ బాధితురాలికి తక్షణ సాయంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జరిగిందని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ బాలికా దినోత్సవం



అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక హైస్కూల్ నందు శనివారం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని ఎంఈఓ-2 సంపూర్ణ , ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సంపూర్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి మాట్లాడుతూ బాలికలు చదువుతోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు సమాజం పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బాలికలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడు సమాజం అభివృద్ధి సాధిస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తిరుపాలు ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

### టెట్ రద్దు కోసం ఫిబ్రవరి 5న

# చలో ఢిల్లీ ఎస్టియు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏఐజాక్టో ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5వ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు గజ్జల హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఇన్సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలని, దేశవ్యాప్తంగా జిపిఎస్ యుపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, జాతీయ విద్యా విధానం లోని లోపా లను సవరించాలని, ఎన్సీఈఆర్టీ సిలబస్ కు ప్రాధాన్యత ఇచ్చి మాతృభాషలో బోధన జరగాలని, పాఠశాలల విలీన ప్రక్రియ ఆపాలని, బోధనేతర కార్యక్రమాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ నాయక్ , రాష్ట్ర కౌన్సిలర్ జవహర్, మండల అధ్యక్షులు ధనంజయ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ , జిల్లా ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, వీర మహేశ్వర, సుధాకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, పర్వతరెడ్డి, శంకర్, రాజశేఖర్, శ్రీనివాసులు, వెంకట్రామిరెడ్డి, రెడ్డప్ప, లాలూ సబ్, సుదర్శన్ గోపాల్, శివకుమార్, ప్రవంతి, సీతారత్నం, జ్యోతి, రుక్షాన ,వనజ, అనిత, లక్ష్మీదేవమ్మ, భారతి, సాయి లీల, షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పానకాల బండ్ల ఊరేగింపు.ఓ

**కుందుర్పి (మేజర్ న్యూస్)** మండల కేంద్రంలో ఆరు రోజులుగా జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవాల్లో భాగంగా శనివారం పానకాలబండ్లు ఊరేగింపుకార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు ఆలయధర్మకర్త సత్యనారా యణశాస్త్రి,గ్రామసర్పంచ్ మారుతీశ్వరిరామ్మూర్తి తెలిపారు.ప్రతిసంవత్సరం ఆనవాయితీగా జరిగే పానకాలబండ్లు ఊరేగింపులో భాగంగా కదరంపల్లి వాసులు చే మొదటిపానకాలబండి వెంకటేశ్వర స్వామి ఆలయశీలో ప్రత్యేకపూజలు చేయించిన తర్వాత మిగతపానకాల బండ్లు ఊరేగింపుగా వచ్చాయి.ఈకార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా కుందుర్పి సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆలయాలతో పాటు ప్రధాన రదారులను మీరమిట్లు గోలిపే విద్యుత్ దీపకాంతులతో అందంగా అలంకరింపజేశారు.



## రాధాస్వామి పాఠశాలలో
## ఘనంగా అక్షరభ్యాస కార్యక్రమం

**కుందుర్పి( మేజర్ న్యూస్)** మండల కేంద్రంలో కుందుర్తిలో శ్రీ రాధాస్వామి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని కన్నులపండుగ నిర్వహించారు. మాఘశుద్ధ పంచమి రోజున నిర్వహించే అక్షరాభ్యాస కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రాధాస్వామి విద్యాలయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సుశీలరాజు అధ్యక్షతన కన్నులపండుగనిర్వహించారు.వేద పండితులు కార్తీకశాస్త్రి ఆధ్వర్యంలో సరస్వతిదేవికి ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.పలువురు విద్యార్థులు అడ్మిషన్లను పొందారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయలు రంగనాయకులు,దిలీప్ కుమార్,హనుమంతరాయుడు,హరిత,ప్రతిభ,ఉమాదేవి మీనాక్షి,వీరాదేవి,కేరళ ఉపాధ్యాయులు ప్రణీత డయల్,సైనిడయల్ విద్యార్థి, విద్యార్థులు వారి తల్లిదండ్రు లు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయమె ప్రజలకు శ్రీరాంరక్ష.
### ప్రకృతి వ్యవసాయం శిక్షణలో ఏవో పిలుపు.

**కుందుర్పి( మేజర్ న్యూస్):** ప్రకృతి వ్యవసాయమే శ్రీరామరక్ష అని మండల వ్యవసాయ అధికారి(ఎఎఫ్) వెంకటేష్ పేర్కొన్నారు.మండల పరిధిలోని అపిలేపల్లిలో రైతు రుక్మిణి చిరంజీవి వ్యవసాయ శాఖలో డాక్టర్ వైవి మల్లారెడ్డి ఆదేశాలతో ప్రకృతి వ్యవ సాయంపై రెతులకు శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి ఎంటిఎల్ వెంకటేశులు ప్రకృతి వ్యవసాయ మోడల్ ను సందర్శించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడు తూ నేటికంప్యూటర్ సమాజం లో భూములునాశనం కాకుండా ఉండాలన్న,మంచి ఆహారపంటలను అందించాల న్న ప్రకృతివ్యవసాయం శ్రీరామ రక్ష అన్నారు.పలువురు రైతుల తో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులకు తీసుకోవలసిన జాగ్రత్తలు పంట దిగుబడికి సంబంధించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ హసీనాబీ అతావుల్లా, నాబార్డ్ వాటర్ షెడ్ చైర్మన్ తిప్పేస్వామి, బసాపురం తిమ్మరాయప్ప ఎకాలజీ సంస్థ ప్రతినిధులు ఓబులపతి, మౌనిక అనేకమంది రైతులు పాల్గొన్నారు.



## మదిరేపల్లిలో
## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం
### చెత్త ఊడ్చి ఎత్తి వేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు

**శింగనమల,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే ఏ పని చేసినా సోషల్ మీడియాలో వైరల్ గా నిలుస్తుంది.ఈ ఎమ్మెల్యే చేపట్టే కార్యక్రమాలలో ఫోటోలకు ఫోజులు ఇచ్చి చేతులు దులుపుకోకుండా కచ్చితంగా పనిలోకి దిగిపోవడం ఆమె నైజం. కొంతమంది నాయకులు ఫోటోలకు ఫోజులు ఇచ్చి అంతా తామే చేశామని ఫోజులు ఇస్తుంటారు.కానీ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఎపని చేసినా ఎ కార్యక్రమం చేపట్టినా తూచ తప్పకుండా పనిలో నిమగ్నమవుతారు.గతంలో శింగనమల చెరువు ఆయకట్టు కింద వరినట్లు నాటడానికి వచ్చినప్పుడు ఏకంగా బురద మడిలోకి దిగి కూలీలతో పాటు గంట,రెండు గంటల పాటు వరి నాట్లు వేయడం జరిగింది.అంతేగాక వరి ఆయకట్టు రైతుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.శింగనమల మండలం ఆకులేడు పంచాయతీలోని మదిరేపల్లి గ్రామంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఫోటోలకు ఫోజులివ్వకుండా సిబ్బంతితో కలిసి తానే స్వయంగా పంచాయితీ సిబ్బంది





డ్రస్సు వేసుకుని చీపురు చేతబట్టి కసువును, చెత్త,చెదారం ఊడుస్తూ వీధులను శుభ్రం చేస్తూ వుంటే శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు ఎమ్మెల్యేతో కలిసి పాల్గొని గ్రామ పరిశుభ్రత కార్యక్రమాలకు తన వంతు సహకారం అందించారు.స్వచ్ఛతపై అవగాహన కల్పించేందుకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు,నాయకులు, అధికారులు మానవహారంగా నిలబడి స్వచ్ఛత చేస్తున్నారని ప్రతిజ్ఞ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ప్రతిజ్ఞ చేశారు.గ్రామాల అభివృద్ధికి స్వచ్ఛతే పునాది అని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు.స్వచ్ఛమైన గ్రామాలతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని తెలిపారు.గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, కాలువల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం పంచాయితీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్ , డిప్యూటీ ఎంపీడీఓ విజయ్ కుమార్,టిడిపి మండల కన్వీనర్ మారుతీ నాయుడు,సింగిల్ విండో ఛైర్మేన్ గుర్రం లక్ష్మినారాయణ,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ కుమార్ యాదవ్ ,నాయిబ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ,లాయర్ ఈశ్వర్ రెడ్డి,గుత్తా ఆదినారాయణ,ఆయకట్టు ఛైర్మేన్ బోయ సత్యనారాయణ,మాజీ జెడ్పీటీసీ శాలిని,గోగుల నాగభూషణ,మాసుల చంద్ర,రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలకు బయలుదేరిన
## పాదయాత్ర బృందం

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల కోడిపల్లి గ్రామస్తులు గత 19 సంవత్సరాలుగా తిరుమలకు పాదయాత్రగా ప్రతి ఏటా వెళుతూ ఉన్నారు , ఈ విషయమై వారు గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆ ఆలయం వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో బయలుదేరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయకృష్ణారెడ్డి భక్తాదులకు కాషాయ కండువాలు, స్టోర్ డీలర్ రాజశేఖర్ రెడ్డి దారి ఖర్చులకోసం కొంత నగదును అందించారు , ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అందరూ క్షేమంగా వెళ్లి దర్శనాలు చేసుకుని రావాలని వారు ఆకాంక్షించారు.

